18వ వసంతంలోకి
# సూర్య
## అన్నమయ్య
శుక్రవారం 4 ఏప్రిల్ 2025 : పేజీలు 8

## వక్ఫ్‌బోర్డ్ సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలి

-నల్ల బ్యాడ్జీలు ధరించి కాంగ్రెస్ శ్రేణుల నిరసన



రాయచోటి,మేజర్ న్యూస్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలని డిసిసి అధ్యక్షుడు గాజుల భాస్కర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు నాయబ్ సయ్యద్ అలీ,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బాబా సర్దార్ లు పార్టీ శ్రేణులతో కలిసి గురువారం డిసిసి కార్యాలయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి ఒక గంట శాంతి యుత నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ బిల్లు రాజ్యాంగ విరుద్ధమని, ప్రజల్లో ఆందోళనలు రేకెత్తిస్తున్నాయని అన్నారు.వక్ఫ్ సవరణ బిల్లు వల్ల ముస్లిం సమాజానికి, మస్జీద్,

మిగతా 2లో

## వక్ఫ్ సవరణ చట్టంపై
# ఆందోళన వద్దు

- సీఎం చంద్రబాబు గొప్ప లౌకికవాది, మానవతావాది
- ముస్లింలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు
- వక్ఫ్ సవరణ చట్టంపై మాట్లాడే నైతిక హక్కు వైకాపాకు లేదు
- టిడిపి జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు, ఎమ్మెల్యే షాజహాన్ బాషా స్పష్టం

2లో





## కార్యకర్తలకు అండగా ఉంటాం
# ఎవరూ అధైర్యపడొద్దు

- టిడిపి జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు
- ఎమ్మెల్యే జహాతో కలిసి ఆసుపత్రిలో వేల్పుల వెంకటేష్ కి పరామర్శ



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : కార్యకర్తలకి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని ఎవరు అధైనా పడవద్దని టిడిపి జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు స్పష్టం చేశారు.మదనపల్లి పట్టణానికి చెందిన ఐటీడీపీ రాజంపేట పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షులు వేల్పుల వెంకటేష్ ఆత్మహత్యాయత్నంకు పాల్పడిన అనంతరం పరిస్థితి విషమంగా ఉండడంతో



# పర్యాటకులను మంత్రముగ్ధుల్ని చేస్తున్న హార్సీలీహిల్స్ అందాలు

- దేశంలోనే ప్రఖ్యాత వేసవి విడిది కేంద్రాల్లో ఒకటిగా ప్రసిద్ధి
- పేదవాడి ఆంధ్రా ఊటీగా గుర్తింపు
- ప్రకృతి అందాల ఒడిలో పరవశిస్తున్న పర్యాటకులు
- హార్సీలీహిల్స్ టౌన్‌షిప్‌కు పూర్వజవసత్వాలు
- హిల్స్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిసారించిన పర్యాటక అధికారులు
- అన్నమయ్య జిల్లాకు గుర్తుగా కొండపై శ్రీవారి మూడు నామాలు ఏర్పాటు



బి.కొత్తకోట,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా,తంబళ్లపల్లె నియోజకవర్గం బి.కొత్తకోట మండలం పరిధిలోని హార్సిలీహిల్స్ సుదీర్ఘ చరిత్ర కలిగిన పర్యాటక కేంద్రంగా ప్రసిద్ధి చెంది,ఆంధ్రా ఊటీగా ప్రఖ్యాతి గడించింది.హార్సీలీహిల్స్ ప్రకృతి అందాలకు నెలవుగా,ఆహ్లాదకరమైన వాతావరణానికి మారుపేరుగా నిలుస్తోంది. పేదవాడి ఆంధ్రా ఊటీ హార్సిలీహిల్స్ 42 డిగ్రీల వేసవిలోనే చల్లదనాన్ని పంచుతోంది.పర్యాటకులను ఎంతగానో ఆకర్షిస్తూవారిని మంత్రముగ్ధుల్ని చేస్తోంది. ఆంధ్రా ఊటీగా ప్రఖ్యాతి చెందిన ఒత్తిడితో ప్రజాజీవనం యాంత్రికంగా మారుతున్న ప్రస్తుత తరుణంలో ప్రకృతి అందాల మధ్య గడిపి

మిగతా 2లో

## అమ్మా.. గంగమ్మ తల్లి.. కరుణించవమ్మా....

- బలిజపల్లి గంగమ్మ జాతరకు పోటెత్తిన భక్తులు
- పెద్ద ఎత్తున చాందిని బండ్లు, బలిదానాలు
- భక్తుల సౌకర్యార్థం దాతల అన్నదానాలు, చలివేంద్రాలు
- ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా పోలీసుల గస్తీ

2లో



# వక్ఫ్‌బోర్డ్ సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలి

**(మొదటి పేజీ తరువాయి)**మదరస, ఖభరస్తాన్ లకు, ముస్లిం సమాజం యొక్క మతపరమైన స్వేచ్ఛకు నష్టం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును ప్రవేశ పెట్టి చేసిందని చెప్పారు, ఈ బిల్లు వల్ల ముస్లిం సామాజిక వర్గం తీవ్రంగా నష్టపోతుందని ఈ బిల్లును వెనక్కి తీసుకోకపోతే కాంగ్రెస్ పార్టీ తరుపున న్యాయ పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిసిసి జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అలీ, చిన్నమండెం మండల అధ్యక్షుడు షబ్బీర్ ఖాన్, మాజీ పట్టణ అధ్యక్షుడు ఖాదర్ ఖాన్, ఇమ్రాన్, రియాజ్, అమీర్, జాబీర్, షేక్ అమీర్, కరీముల్లా, హబీబ్ తదితరులు పాల్గొన్నారు.





# అమ్మా.. గంగమ్మ తల్లి.. కరుణించవమ్మా....

**రాజంపేట రూరల్,మేజర్ న్యూస్ :** అమ్మా.. గంగమ్మ తల్లి మమ్మల్ని, మా బిడ్డల్ని చల్లగా చూడమ్మా.. ఎలాంటి కష్టాలు లేకుండా నీ చల్లని దీవెనలు మాపై ఉండాలమ్మా..... అంటూ బలిజపల్లి గంగమ్మ జాతరలో గంగమ్మ తల్లికి భక్తులు పెద్ద ఎత్తున మొక్కుకున్నారు. గురువారం జరిగిన రాజంపేట బలిజపల్లి గంగమ్మ తల్లి తిరుణాల అంగరంగ వైభవంగా జరిగింది. ముందుగా బుధవారం సాయంత్రం నుండే జాతర కార్యక్రమాలు చేపట్టారు. రాత్రి నుండి అమ్మవారి అలంకరణ చేసి గురువారం తెల్లవారుజామున అమ్మవారికి మరియు పోతుల రాజును ఊరేగింపు నిర్వహించి అమ్మవారి కోసం ఏర్పాటుచేసిన వేప మండల పందిరిలో అమ్మవారిని భక్తుల దర్శనార్థం ఉంచారు. అప్పటికే భక్తులు తండోపతండాలుగా విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. అమల్మవారి శాంతి కోసం తెచ్చిన పోతును అమ్మకు బలి ఇచ్చి శాంతి పూజ చేశారు. తదనంతరం అమ్మవారికి మొక్కుబడులు ఉన్న ప్రజలు పెద్ద ఎత్తున బలిదానాలు చేశారు. తర్వాత క్రమక్రమంగా భక్తుల రద్దీ విపరీతంగా పెరిగింది. అమ్మవారిని దర్శించుకునేందుకు రాజంపేట నుండే కాకుండా చుట్టుపక్కల ఇతర మండలాల నుంచి అనేకమంది భక్తులు బైకుల్లో, ట్రాక్టర్లలో, బస్సుల్లో, వారి సౌకర్యార్థం ఇతర వాహనాల్లో వేలాదిగా తరలివచ్చారు. అమ్మవారికి శాంతి జరిపించేందుకు ఇచ్చే బలిదానాలతో గంగమ్మ ఆలయ ప్రాంగణం మొత్తం రక్తం ఏరులై పారింది. ఎందరో మంది భక్తులు అమ్మవారికి చాందిని బండ్లు కట్టి చాందిని బండ్లకు విద్యుత్ దీపాలు, ప్రత్యేక ఆకర్షణగా కటౌట్లు పెట్టి అమ్మవారి గుడి చుట్టూ ప్రదక్షిణలు చేసి మొక్కుబడులు చెల్లించుకున్నారు. గంగమ్మ తల్లినీ దర్శించుకోవడానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం అనేకమంది దాతలు ఆలయానికి వచ్చే దారి వెంబడి అన్నదానాలు, చలివేంద్రాలు, మజ్జిగ ప్యాకెట్లు వితరణ ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు ఎలాంటి అస్వస్థతలు గురి కాకుండా సహాయ సహకారాలు అందించారు. అలాగే మొక్కుబడులు చెల్లించుకుని బలిదానాలు ఇచ్చిన వారు కూడా అక్కడే భోజనాలు ఏర్పాటు చేసుకొని అన్నదానాలు ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా భక్తుల రద్దీ దృశ్య ఎస్పీ, డిఎస్పి ఆధ్వర్యంలో రాజంపేట పట్టణ, రూరల్ సీఐలు జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలంటూ.. దొంగలున్నారు జాగ్రత్త అంటూ హెచ్చరికలు జారీ చేస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తూ వచ్చారు. క్యూలైన్ల వద్ద, బలిదానాల వద్ద , ప్రదక్షిణల వద్ద ఇలాంటి తోపులాటలు, ప్రజలు ఇబ్బందులు పడకుండా పోలీసులు గట్టి బందోబస్తు చేపట్టి జాతర ప్రశాంతంగా నిర్వహించేందుకు పగడ్బందీ చర్యలు చేపట్టారు. మధ్యాహ్న సమయంలో కూడా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తుల రద్దీ తగ్గలేదు.. గంగమ్మ తల్లి దీవెనలో లేక మరేమో తెలియదు కానీ వాతావరణం కూడా ప్రజలను ఇబ్బంది పెట్టేలా లేకుండా కాస్త ఎండగా ఉన్న మరి కొంచెం చల్లగా మారుతూ ప్రకృతిలో అమ్మవారి దీవెనలు కనపడేలా ఉన్నాయని ప్రజలు భావించారు. ఎక్కడ పట్టిన చలివేంద్రాలు, దుకాణాలు తినుబండారాల దుకాణాలు, పిల్లలకు మరి పెద్దలకు వినోదం కలిగించే జెయింట్ వీల్ ఇతర అనేక వాటితో బలిజపల్లి గ్రామం మొత్తం విద్యుత్ దీపాలు, కటౌట్లతో దేదీప్యమానంగా వెలిగిపోయింది.

అధిక జనాభా కారణంగా ప్రజలు దర్శనం క్యూలో కాస్త ఇబ్బందులు పడ్డ ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పోలీసులు గట్టి చర్యలు చేపట్టారని చెప్పవచ్చు. గంగమ్మ వేప మండల పందిరి ఆలయం ప్రాంగణం చుట్టూ అనేక సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు నిఘ పెట్టి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు చర్యలు చేపట్టారు. ఎట్టకేలకు గంగమ్మను దర్శించుకున్న భక్తులు మమ్ములను చల్లగా చూడు తల్లి ... అని మొక్కుకుంటూ ఆనందంగా ఇళ్లకు తిరిగి వెళ్లారు.

# వక్ఫ్ సవరణ చట్టంపై ఆందోళన వద్దు

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ చట్టం-2024పై ముస్లిం మైనార్టీలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదనిటిడిపి జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు,ఎమ్మెల్యే షాజహాన్ బాషాలు స్పష్టం చేశారు.గురువారం బెంగళూరు బస్టాండులోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు వక్ఫ్ సవరణ చట్టంపై వివరణ ఇచ్చారు.ఈ సందర్భంగా చమర్తి జగన్మోహన్ రాజు మాట్లాడుతూ ముస్లింల మనోభావాలను గౌరవిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వక్ఫ్ సవరణ చట్టం-2024పై కొన్ని సూచనలు,సలహాలు ఇవ్వగా వాటిని కేంద్ర ప్రభుత్వం స్వీకరించి చట్టంలో మార్పులు చేర్పులు చేసిందన్నారు.ఏపీలోనే కాకుండా దేశంలోని ఏఒక్క ముస్లింకి ఇబ్బంది లేకుండా చూడడమే కూటమి ప్రభుత్వ లక్యమన్నారు.వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకై సీఎం చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారన్నారు.అనంతరం మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ వక్ఫ్ సవరణ చట్టంపై మాట్లాడే నైతికహక్కు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి,వైకాపా నాయకులకు లేదని విమర్శించారు.వైకాపా పాలనలో రాష్ట్రం అస్తవ్యస్తంగా తయారైందని,ఏపీ ప్రజల శ్రేయస్సు కోసమే టిడిపి,జనసేన,బిజెపి పొత్తుగా ఏర్పడ్డాయన్నారు.వైకాపా నాయకులు అంతులేని అవినీతికి పాల్పడ్డారని,వేలాది ఎకరాలు భూములు కబ్జా చేశారని ఆరోపించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గొప్ప పరిపాలనదక్షుడని ముస్లిం సమాజానికి అండగా నిలిచారని కొనియాడారు.వక్ఫ్ సవరణ చట్టం-2024లో కొన్ని మార్పులు,చేర్పులు చేయుటకు కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించడంలో సఫలీకృతులయ్యారన్నారు.మదనపల్లి వైకాపా ఇన్చార్జ్,ఆ పార్టీ నాయకులు వక్ఫ్ సవరణ చట్టం-2024లో అవగాహన లేని వ్యాఖ్యలు చేస్తున్నారని ఇది సమంజసం కాదన్నారు.వక్ఫ్ సవరణ చట్టం-2024 కూటమి ప్రభుత్వం మద్దతు తెలిపినందుకు తనను రాజీనామా చేయమంటున్నారని,అంతకు ముందు ఆ పార్టీ నాయకులు చేసిన నిర్వాకాల గురించి తెలుసుకోవాలన్నారు.మదనపల్లె నియోజకవర్గంలో వైకాపా నాయకులు ఎన్ని ఎకరాలు కబ్జాలు చేశారో తనతో వస్తే నిరూపిస్తానని,వారు చేసిన ఘనకార్యాలు ఎన్నో ఉన్నాయని వాటిని సందర్భం వచ్చినప్పుడు వివరిస్తానని తెలిపారు.వక్ఫ్ సవరణ చట్టం-2024పై ముస్లిం మైనార్టీలకు ఎటువంటి అపోహలు అవసరం లేదని,ముస్లిం మైనార్టీ లోకానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు.ఇప్పటికైనా వైకాపా నాయకులు అనవసరపు విమర్శలు మాని రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో యువనాయకుడు జునైద్ అక్బరీ,ఆర్.జె.వెంకటేష్,ఎస్.ఏ.మస్తాన్,నవీన్ చౌదరి,బాలు స్వామి,షంషీర్,ముసలికుంట నాగయ్య,బెల్లె రెడ్డి ప్రసాద్,రాటకొండ శ్రీనివాసులు నాయుడు,బొమ్మిశెట్టి పురుషోత్తం,బీదం గురునాథ్ యాదవ్,జీవి నాయుడు,బోనాసి జాన్ బాబు,గిరీష్ కుమార్,చెంద్రాయుడు,తమ్మిశెట్టి రామకృష్ణ,గురు మంచూరు,మండిపల్లి మధుసూదన్ రెడ్డి,బొంబై దుర్గా,బాలమాలి శేఖర్,మంజునాథ్,పూలకుంట్ల హరి,జాఫరున్నీ షా,నాగమణి,రెడ్డి బూ,శ్యామలమ్మ పెద్దసంఖ్యలో టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండగా ఉంటాం ఎవరూ అధైర్యపడొద్దు

**(మొదటి పేజీ తరువాయి)**కుటుంబీకులు ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి వైద్యాన్ని




అందించారు.విషయం తెలుసుకున్న మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా వెంకటేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యాన్ని చెప్పాడు. అనంతరం వేల్పుల వెంకటేష్ కుటుంబానికి రూ.50 వేలు ఆర్థిక సహాయాన్ని అందించి వేల్పుల వెంకటేష్ ఆస్పత్రి అయ్యే ఖర్చు అంతా తానే భరిస్తమని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించాడు.ఐదేళ్లు పార్టీ కోసం కష్టపడి ఆర్థికంగా అప్పుల పాలయ్యానని సోషల్ మీడియా వేదికగా మంత్రి నారా లోకేష్ కు ఫేస్ బుక్ వేదికగా పోస్ట్ చేయడంతో నారా లోకేష్ వెంటనే స్పందించాడు. వేల్పుల వెంకటేష్ ఘటన అనంతరం నారా లోకేష్ తన ఎక్స్ వేదికగా హార్ట్ బై ద సూసైడ్ అటెంప్ట్ ఆఫ్ వేల్పుల వెంకటేష్ ఐటిడిపి వి విల్ కవర్ ఆల్ మెడికల్ ఎక్స్పెన్సివ్ ఇన్సూరెన్స్ రికవరీ.ద వెల్ఫేర్ ఆఫ్ ఈజ్ ఫ్యామిలీ విల్ బి మై పర్సనల్ రెస్పాన్సిబిలిటీ.ఐ రిక్వెస్ట్ ఆల్ ద కార్యకర్తస్ విత్ ఫ్లోడెడ్ హాండ్స్ అంటూ పోస్ట్ చేశాడు.మదనపల్లిలో పర్యటించిన జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజుతో కలిసి మీనాక్షి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వేల్పుల వెంకటేశు కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే షాజహాన్ బాషా పరామర్శించారు.ఈ సందర్భంగా జగన్మోహన్ రాజు మాట్లాడుతూ కార్యకర్తలకు ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామన్నారు.క్షణికావేశంలో ఇటువంటి చర్యలకు పాల్పడవద్దని సూచించారు.నాయకులు,కార్యకర్తల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ధ్యేయమన్నారు.ఈ కార్యక్రమంలో యర్రబెల్లి వెంకటరమణారెడ్డి, పురుషోత్తం,రఘుపతి నాయుడు,బిల్డర్ రామకృష్ణ,జయచంద్ర,ప్రభాకర్ పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఉన్నారు.


# డొక్కా సీతమ్మ కీర్తి.. జనసేన స్ఫూర్తి చలివేంద్రం ఏర్పాటు తాతంశెట్టి నాగేంద్ర




**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** ముందుగా ఒక మంచి కార్యక్రమానికి బీజం వేసిన మంచి మనసున్న "తాతంశెట్టి నాగేంద్రకి ధన్యవాదములు ఉమ్మడి కడపజిల్లా రైల్వేకోడూరులో టోల్ గేట్ సెంటర్ లో గౌరవ ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ ఆధ్వర్యంలో, రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర పర్యవేక్షణలో డొక్కా సీతమ్మ పేరుతో..ఈ వేసవిలో సామాన్యులకు అందుబాటులో చల్లని మినరల్ వాటర్ చలివేంద్రం ఘనంగా ప్రారంభమైనది.ఈ కార్యక్రమమునకు ప్రత్యేకఅతిధిగా టీడీపీ ఇంచార్జ్ సతీమణి ముక్క వరలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అరవశ్రీధర్ మాట్లాడుతూ మహాతల్లి అన్నదాత డొక్కా సీతమ్మ పేరుతో చలివేంద్రం ఏర్పాటు మరియు నా చేతుల మీదుగా ప్రారంభం నా అదృష్టంగా భావిస్తాను అన్నారు.. ఆమె సాధించిన కీర్తి.. మనకు మన జనసేన పార్టీకి స్ఫూర్తి అని అన్నారు. ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు.. రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర మాట్లాడుతూ నియోజక వర్గంలోని అన్ని మండలాలలో, జిల్లా లోని అన్ని నియోజక వర్గాలాలో ఈ వేసవికాలము డొక్కా సీతమ్మ పేరుతో చలివేంద్రాలు ఏర్పాటు చేస్తామని, సాన్యులకు అందుబాటులో ఇటువంటి ప్రజా ఉపయోగకర కార్యక్రమాలతో మరింత చేరువై అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆశయం కోసం నిరంతరం పని చేయడమే మా లక్ష్యం అన్నారు.... ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కట్ట గుండయ్య నాయుడు, గడికోట సుబ్బారాయుడు, పోతురాజు నవీన్, నార్జాల హేమరాజ్, పోతురాజు సుమన్, బత్తిన వేణుగోపాల్ రెడ్డి,ఉంగరాల చిన్నలతోపాటు జనసేన సీనియర్ నాయకులు జోగినేని మణి, సర్పంచ్ సంయుక్త,పగడాల చంద్రశేఖర్, వెంకటేష్, ఆలం రమేష్, ముత్యాలకిషోర్, మద్దూరు మన్మథ, గొబ్బురు హరి, పసుపులేటి రమణ, కటికం మణి, కటికం నాగేంద్ర, బీదం నవీన్ కుమార్, కొండేటి వెంకట రమణ, గుగ్గిళ్ల సుబ్బరాయుడు, ఉత్తరాది శివకుమార్, వరికూటి నాగరాజా, దాసరి వీరంద్ర, నాగోలు అమర్,చెన్నాంశెట్టి వెంకట రమణ, నార్జల మురళి, సాదు కిషోర్,ఎలిశెట్టి శంకర్, కొక్కంటి మహేష్, తాతంశెట్టి నరసింహ ప్రసాద్, సూర్యల ధర్మయ్య, ఈశ్వరయ్య, సోడిశెట్టి,శేషు తదితరులు పాల్గొన్నారు.



# పర్యాటకులను మంత్రముగ్దుల్ని చేస్తున్న హార్సిలీహిల్స్ అందాలు




(మొదటి పేజీ తరువాయి)మధురానుభూతుల్ని మిగిల్చుకునే అవకాశాన్ని ఈ పర్యాటక కేంద్రం కల్పిస్తోందనడం అతిశయోక్తి లేదు.అన్నమయ్య జిల్లా,బి.కొత్తకోట మండలం,కోటాపూరు గ్రామ పంచాయతీ పరిధిలో ప్రకృతిరమణీయంగా హార్సిలీహిల్స్ ఉంది. సముద్రమట్టానికి 4312 అడుగుల ఎత్తులో ఉన్న హార్సిలీహిల్స్‌లో నడివేసవిలోను ఉష్ణోగ్రత 32 డిగ్రీలకు మించకపోవడం విశేషం.ప్రకృతి ప్రసాదించిన అందాలను ద్విగుణీకృతం చేసే విధంగా ప్రభుత్వం వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టింది.ప్రతి ఏడాది రాష్ట్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో అడ్వెంచర్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి పర్యాటకులను ఆకర్షిస్తోంది.అందుకే పర్యాటకుల తాకిడి రోజురోజుకూ క్రమంగా పుంజుకుంటోంది.1865-67 మధ్య కాలంలో మదనపల్లె నలెక్టర్‌గా పనిచేసిన డబ్ల్యూడీ హర్సిలీ 1870 ప్రాంతంలో కడప కలెక్టర్‌గా విధులు నిర్వర్తించారు.ఏనుగు మల్లమ్మకొండగా పిలువబడే ఈ ప్రాంతాన్ని చూసి ఆకర్షితుడయ్యాడు.తొలిసారిగా అతిథి గృహాన్ని నిర్మించి క్రమంగా అభివృద్ధి చేశారు.తదనంతర కాలంలో హార్సిలీహిల్స్‌గా ప్రఖ్యాతి పొందింది.కొండపైకి వచ్చే పర్యాటకులు రెండు వేర్వేరు ప్రాంతాలలో ఉన్న పాయింట్ల నుంచి ప్రకృతి అందాలను చూడవచ్చు.ఇక్కడ ఉన్న మొసళ్ళ పార్కు,ప్రకృతి అధ్యాయన కేంద్రం,ఏనుగు మల్లమ్మ ఆలయం,గాలిబండ,గవర్నర్ బంగ్లా,గంగోత్రి, మానస సరోవరాలతోపాటు ఉద్యానవనాలను చూడవచ్చు. ఆటవీశాఖ గృహ ఆవరణంలో 1899 సంవత్సరంలో నాటిన నీలగిరి వృక్షం ఉంది.కేంద్ర ప్రభుత్వం ఈ నీలిగిరి చెట్టుకు “మహా వృక్ష” పురష్కారాన్ని ఇచ్చి గౌరవించింది. సముద్రంలో ఉంచే మొసళ్లను 4312 అడుగుల ఎత్తులో ఉన్న కొండపై పెంచడం మరో విశేషం.ఈ ఆటవీ ప్రాంతంలో ఔత్సాహికులు ట్రెకింగ్ చేసుకోవచ్చు.చిన్న పిల్లలు ఆడుకోవడానికి పార్కులు అందుబాటులో ఉన్నాయి.హార్సిలీహిల్స్ ఘాట్ రోడ్డులో వివిధ రకాల జంతువులు,పక్షులు,వృక్షాలను చూస్తూ సాగే ప్రయాణం మనసుకు ఎంతో హాయిగా ఉంటుంది.కొండపై నుంచి కిందకు వెళ్లడానికి కాలినడక మార్గాలలో ప్రయాణాన్ని గ్రామీణులు బాగా ఇష్టపడతారు.హార్సిలీహిల్స్ పరిసర ప్రాంతాలలో అప్పుడప్పుడు సినిమా షూటింగ్‌లు,రాజకీయ కార్యక్రమాలు,వివిధ సంస్థల వార్షికోత్సవ,ప్రారంభ కార్యక్రమాలను నిర్వహించుకుంటుంటారు.సినీనటులను



చూసేందుకు వచ్చే పర్యాటకులతో కొండ కళకళాడుతుంటుంది. మదనపల్లెలో జన్మించి ప్రపంచ ప్రఖ్యాత తత్త్వవేత్తగా రాణించిన జిడ్డు క్రిష్ణమూర్తి స్మారకార్థం ఆయన విగ్రహాన్ని కొండపైన ఏర్పాటు చేశారు.అలాగే స్వామి వివేకానందుని విగ్రహం ఉంది.అదేవిధంగా జిడ్డు కృష్ణమూర్తి మానసపుత్రిక రిషివ్యాలీ ఇంటర్నేషనల్ పాఠశాల హిల్స్‌కు సమీపంలో తెట్టు గ్రామంలో ఉంది.ఈ పాఠశాలలో దేశ,విదేశాల విద్యార్థులు విద్యనభ్యసిస్తుంటారు. ఏదీ ఏమైనప్పటికీ హార్సిలీహిల్స్‌లోని అందాలను ఆశ్వాదిస్తే ఆ అనుభూతి వేరంటున్నారు ప్రకృతి ప్రేమికులు.

**హార్సిలీహిల్స్ టౌన్‌షిప్‌కు జీవం,అక్రమాలకు అడ్డుకట్ట అభివృద్ధిపై దృష్టిసారించిన పర్యాటక శాఖ అధికారులు**

జిల్లాల పునర్విభజన అనంతరం హార్సిలీహిల్స్ అన్నమయ్య జిల్లాలో భాగమైంది.ఇందుకు చిహ్నంగా కొండపై శ్రీవారి మూడు నామాలను ముద్రించడం జరిగింది.హార్సిలీహిల్స్ అభివృద్ధిపై అధికారులు ప్రత్యేక శ్రద్ధవహించి ప్రత్యేక చొరవ చూపారు.ఈ నేపథ్యంలో గత కొన్ని సంవత్సరాలుగా ఎటువంటి కార్యకలాపాలు లేకుండా ఉన్న హార్సిలీహిల్స్ టౌన్‌షిప్ కమిటీకి గత అన్నమయ్య జిల్లా కలెక్టర్ జీవం పోశారు.హార్సిలీహిల్స్ టౌన్‌షిప్ కమిటీ అధికారులను మేల్కొలిపి కొండ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు.కొండపై ఆక్రమణలు,అక్రమాలకు చెక్ పెట్టేందుకు పలు మార్గాలను సూచించారు.ఏ ఆశయంతో 2001లో హార్సిలీహిల్స్ టౌన్ షిస్ కమిటీ ఏర్పాటైందో ఆ ఆశయం నెరవేర్చే దిశగా పర్యాటక అధికారులు అడుగులు వేస్తున్నారు.నిర్ణయాలు సక్రమంగా అమల్కెతే హార్సిలీహిల్స్ సమగ్రంగా అభివృద్ధి చెందడమే కాకుండా ఎక్కడా లేని విధంగా టౌన్‌షిప్ కమిటీ పరిపాలనలో హార్సిలీహిల్స్ ప్రఖ్యాత పర్యాటక కేంద్రంగా రూపుదిద్దుకుంటుంనడంలో ఎలాంటి సందేహం లేదు.కొండపై ఉన్న స్థలమంతా రెవిన్యూ శాఖ ఆధీనంలోనే ఉంది.అయితే వివిధ ప్రభుత్వ శాఖలకు,పర్యాటక శాఖకు రెవిన్యూ శాఖ స్థలాలను కేటాయించింది.1974లో కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీకి కూడా దాదాపు 21 ఎకరాలను రెవిన్యూ శాఖ కేటాయించింది.అయితే హౌస్ బిల్డింగ్ సొసైటీలో భారీగా అక్రమాలు చోటు చేసుకోవడం,ఆక్రమణలు,అక్రమ కట్టడాలు పెరిగిపోవడం భూమిని సొసైటీలో సభ్యులు అన్యాక్రాంతం చేయడానికి ప్రయత్నించడంతో కొండ అప్రతిష్ట పాల్కెంది.అక్కడ ప్రైవేటు పెత్తనం బాగా పెరిగిపోయింది.దీంతో 2000 సంవత్సరంలో మేల్కొన్న అధికారులు ప్రైవేటు వారి పెత్తనం నుంచి హౌస్ బిల్డింగ్ సొసైటీ అక్రమాల నుంచి కొండను కాపాడేందుకు బి.కొత్తకోట తహసిల్దార్ నుంచి మదనపల్లె సబ్ కలెక్టర్, చిత్తూరు జిల్లా కలెక్టర్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నతాధికారులు హార్సిలీ హిల్స్‌పై అప్పట్లో సమగ్రంగా చర్చించారు. కొండపై ప్రైవేటు పెత్తనాన్ని,హౌస్ బిల్లింగ్ అక్రమాలను నియంత్రించడానికి హార్సిలీహిలను ప్రత్యేక టౌన్‌షిప్ కమిటీగా రూపుదిద్దుతూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. మదనపల్లి సబ్ కలెక్టర్ అధ్యక్షతన హార్సిలీహిల్స్ టౌన్‌షిప్ కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం 2001లో ప్రత్యేక ఉత్తర్వులను జారీ చేసింది.పంచాయతీ ఎన్నికలను కానీ,మండల పరిషత్ ఎన్నికలు కానీ హార్సిలీహిల్స్‌కు సంబంధం లేకుండా మదనపల్లె సబ్ కలెక్టర్ అధ్యక్షతన టౌన్ షిప్ కమిటీ పాలన 2001లో ప్రారంభమైంది. కొండపై ఆక్రమణల తొలగింపు, అన్యాక్రాంతమైన హౌస్ బిల్డింగు కేటాయించిన భూములను 2005-06 సంవత్సరాలలో ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది.హౌస్ బిల్లింగ్ సొసైటీకి 1974లో కేటాయించిన 2 ఎకరాల్లో వాస్తవంగా,మంది సభ్యులు నిర్మించుకున్న ఆ ఇళ్లను మినహాయించి (45 సెంట్లు) పోను మిగిలిన 20 ఎకరాల 5 సెంట్ల హౌస్ బిల్డింగ్ సొసైటీ భూములను రెవిన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.కొండపై హౌస్ బిల్డింగ్ సొసైటీ అక్రమాలను గట్టిగా నిలువరించారు.అప్పటి నుంచి హౌస్ బిల్డింగ్ సొసైటీకి,రెవిన్యూ శాఖకు మధ్య ఆ భూమి విషయమై,అందులో ఉన్న కొన్ని నిర్మాణాలపై కోర్టులో వివాదాలు జరుగుతున్నాయి.అయితే కొండపై ప్రత్యేక దృష్టి పెట్టిన మదనపల్లె సబ్ కలెక్టర్,జిల్లా కలెక్టర్లు అక్రమాలకు తావు లేకుండా అప్పటికి ఉన్న అక్రమణలు మినహా మరో కట్టడం పెరగకుండా చూశారు.కొండపై ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా ఉండేందుకు స్థలాల రిజిస్ట్రేషన్‌ను ప్రభుత్వం అప్పట్లోనే నిషే ధించింది.కొండపై ప్రత్యేక పాలన సాగిస్తూ వచ్చింది.టౌన్‌షిప్ కమిటీ అనుమతి లేకుండా ఏమి జరిగినా అది అక్రమంగానే చూస్తామని అధికారులు స్పష్టం చేశారు.అయితే 2015 నుంచి జిల్లా అధికారులు గానీ,మదనపల్లె సబ్ కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించిన వారు హార్సిలీహిల్స్ గురించి పెద్దగా పట్టించుకోకపోవడం,కింది స్థాయి అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడంతో టౌన్‌షిప్ కమిటీ అనుమతులు లేకుండా పలు అక్రమాలు చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది.కొండపై ప్రైవేటు వ్యక్తుల పెత్తనం కొంత పెరిగింది.అయితే జిల్లాల విభజన కావడం హార్సిలీహిల్స్ అన్నయ్య జిల్లాలోకి కలవడం,అన్నమయ్య జిల్లాకు కలెక్టర్‌గా గిరీషా,మదనపల్లి ఆర్డీవోగా మురళి రావడంతో కొండపై నిద్రావస్థలో ఉన్న టౌన్ షిప్ కమిటీ మళ్ళీ జీవం పోశారు.కలెక్టర్ గిరీషా టౌన్‌షిప్ కమిటీ మొదటి సమావేశంలోనే కొండంతా రెవిన్యూ శాఖదేనని ప్రైవేటు వారికి స్థానం లేదని స్పష్టం చేశారు.కొండపై



ఉన్న ఆక్రమణలను తొలగించడానికి ప్రైవేట్ వ్యక్తులు చేపట్టిన నిర్మాణాలను స్వాధీనం చేసుకోవడానికి 3 నెలల్లో జరిగిన టాపిస్ కమిటీ సమావేశాల్లో అధికారులకు పలు సూచనలు చేశారు.దీంతో మొదటి దశలో రోడ్లపై ఉన్న అక్రమణలను అధికారులు తొలగించారు.ప్రభుత్వ శాఖల ద్వారా లీజుకు తీసుకుని ప్రైవేటు వ్యక్తులు నిర్మిస్తున్న భవనాలను స్వాధీనం చేసుకోవడానికి నోటీసులు ఇచ్చారు.హిల్స్ టౌన్ షిప్ కమిటీ అనుమతి లేకుండా ఏ ఒక్క పని కూడా ఎవ్వరూ చేపట్టకూడదని,ఒక్క ఇటుక కూడా పేర్చకూడదని కలెక్టర్ అందరికీ హెచ్చరికలు జారీ చేశారు.హిల్స్‌లో ఉన్న ప్రభుత్వ శాఖల అతిథి గృహాలకు,పర్యాటక శాఖ అతిథిగృహాలు అన్నింటికి అంచనాలు వేసి ట్యాక్స్‌లు ఫిక్స్ చేయాలని మదనపల్లె డీఎల్పీవోకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు.అయితే కోర్టు వివాదంలో ఉన్న వాటికి చేయవద్దని వాటి పట్ల తగిన జాగ్రత్తతో ఉండాలని,తనకు తెలియకుండా నీటి సరఫరా చేయడం గానీ విద్యుత్ మీటర్లు ఇవ్వడం,పన్నులు నిర్ణయించడం గానీ చేయవద్దని స్పష్టంగా తెలిపారు.హార్సిలీహిల్స్ అభివృద్ధికి సమగ్రమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అప్పటి మదనపల్లె ఆర్టీవో మురళి టౌన్ షిప్ కమిటీ అధికారులకు సూచించారు.హార్సిలీహిల్స్ టౌన్‌షిప్ కమిటీకి హార్సిలీహిల్స్‌లో కార్యాలయ ఏర్పాటు కోసం రెవిన్యూ అతిథి గృహాన్ని రెండంతస్తులుగా నిర్మించే పనులను ప్రారంభించారు.హార్సిలీహిల్స్ లో కార్యకలాపాలను పర్యవేక్షించే టౌన్‌షిప్ కమిటీ చైర్మన్,ఆర్డీవో మురళికి ఎప్పటికప్పుడు నివేదికలు ఇచ్చేందుకు ఒక వీఆర్వోను హార్సిలీహిల్స్‌కు నియమించారు.కొండపై పారిశుద్ధ్యం మెరుగునకు ముగ్గురు పారిశుధ్య కార్మికులను బి.కొత్తకోట మండలం నుంచి హార్సిలీహిల్స్‌కు కేటాయించారు.మరికొంత మందిని కాంట్రాక్టు పద్ధతిలో ఏర్పాటు చేసుకోవాలని టౌన్‌షిప్ కమిటీకి సూచించారు.హిల్స్‌లో అదనంగా 30 ఎల్ఈడీ వీధిదీపాలు ఏర్పాటు చేయడానికి నిర్ణయించారు.వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా హిల్స్ సమగ్ర అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు.గతంలో జరిగిన సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలు ఒక్కొక్కటిగా అమలవుతున్నాయి.ఈ నిర్ణయాలతో హార్శిలీహిల్స్ ద్వారా పర్యాటక శాఖకు మరింత ఆదాయం చేకూరడం ఖాయమని అధికారులు వెల్లడించారు.ప్రస్తుత కలెక్టర్ శ్రీధర్ చామకూరి,మదనపల్లె సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ హార్శిలీహిల్స్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు.హార్శిలీహిల్స్ అటు పర్యాటకులను కనువిందు చేస్తూ,మరో పక్క ప్రభుత్వ ఆదాయానికి కల్పతరువుగా మారింది.

## పశువుల కోసం నీటి తొట్టెలు అందుబాటులోకి తేవాలి: ఎంపీడివో

**రాజంపేట ,మేజర్ న్యూస్:** ఎండలు మండుతున్నందున పశువుల నీటి తొట్టెల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని రాజంపేట ఎంపీడీవో వరప్రసాద్ సూచించారు. రాజంపేట మండలం హెచ్. కొత్తపల్లె గ్రామపంచాయతీలో నిర్మిస్తున్న పశువుల నీటి తొట్టె నిర్మాణ పనులను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసి పనుల నాణ్యతను పరిశీలించారు. ఏపీవో సాలయ్య, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, ఇబ్రహీం, ఉపాధి సహాయకులు మీనా కుమారి పాల్గొన్నారు.




## బలిజపల్లె గంగమ్మను దర్శించుకున్న తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి

**రాజంపేట,మేజర్ న్యూస్:** రాజంపేట పట్టణం నందు బలిజపల్లె గంగమ్మ తల్లి అమ్మవారిని పార్టీ నేతలతో కలిసి దర్శించుకుని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షుల చమర్తి జగన్ మోహన్ రాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంతో వైభవంగా ప్రతి సంవత్సరం ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో గంగమ్మ జాతరను వైభవంగా నిర్వహిస్తున్నారన్నారు. గంగమ్మ కృప ఈ ప్రాంత ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని చమర్తి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు,స్థానిక నాయకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# శ్రీ కోదండ రామాలయంలో హరిద్రా ఘటనం కార్యక్రమం









**ఒంటిమిట్ట మేజర్‌న్యూస్ :** ఆంధ్ర భద్రాచలం ఏకశిలానగరం ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలు ఏప్రిల్ 5వ తేదీ నుంచి 15వ తేదీ వరకు టీటీడీ ఆధ్వర్యంలో ప్రారంభమవుతున్న నేపథ్యంలో గురువారం కోదండరామ స్వామి సన్నిధిలో ఆలయ అర్చకులు పసుపు దంచు కార్యక్రమం మహిళలతో నిర్వహించారు. అత్యంత భక్తిశ్రద్ధలతో రామ నామాలు



జపిస్తూ రోళ్లకు, రోకళ్ళకు చందనము కుంకుమతో అలంకరించి కోదండ రామస్వామికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హరిద్రా ఘటనంలో పాల్గొనేందుకు ఆలయానికి వచ్చిన మహిళలు రోళ్లలో పసుపుకొమ్ములు వేసి రోకళ్ల సహాయంతో పసుపు దంచే కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో సాగింది. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ స్వామివారి బ్రహ్మోత్సవాల కాలంలోపూజాకార్యక్రమాలునిర్వహించేందుకు అభిషేకాలు చేసే సమయంలో ,అక్షింతలు కలిపేందుకు, అలంకారం చేసేందుకు వివిధ పూజా క్రతువుల్లో కల్యాణోత్సవంలో పసుపును వినియోగిస్తామని హిందూ సంప్రదాయంలో ఏ శుభ కార్యక్రమం జరిగిన పసుపు దంచు కార్యక్రమం కచ్చితంగా ఉంటుందన్నారు. వందలాది మంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. టీటీడీ మహిళాఉద్యోగులు ఈ సందర్భంగా సారె సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ డిప్యూటీవో నటేష్ బాబు, వీఆర్వో నీలిమ,పద్మావతి ఆలయ అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.



## జూనియర్ సివిల్ జడ్జ్ మోడల్ పరీక్షను సద్వినియోగం చేసుకోండి

### యువ న్యాయవాదులకు ఐఏఎల్ పిలుపు



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఈనెల 5న కడప కోర్టు భవన సముదాయంలో ఉన్న కడప బార్ అసోసియేషన్ మీటింగ్ హాల్ నందు భారత న్యాయవాదుల సంఘం జరపతలపెట్టిన జూనియర్ సివిల్ జడ్జ్ మోడల్ పరీక్షను యువ న్యాయవాదులందరూ వ్రాసి సద్విని యోగం చేసుకోవాలని భారత న్యాయవాదుల సంఘం కడప అన్నమయ్య ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు సి. సుబ్రహ్మణ్యం వర్కింగ్ ప్రెసిడెంట్ టి.ఈశ్వర్ పిలుపునిచ్చారు. భారత న్యాయవాదుల సంఘం రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలో జూనియర్ సివిల్ జడ్జి మోడల్ పరీక్షను ఒకే రోజు ఈనెల 5న నిర్వహిస్తోందని, ఈనెల 16న జరగబోతున్న జూనియర్ సివిల్ జడ్జ్ పరీక్షకు హాజరుకోబోతున్న యువ న్యాయవాదులు అందరికీ కూడా ఈ మోడల్ టెస్ట్ చాలా ఉపయోగకరంగా ఉంటుందని వారన్నారు. కడప కోర్టు ప్రాంగణంలోని కడప బార్ అసోసియేషన్ మీటింగ్ హాల్ నందు 5 న శనివారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు ఈ మోడల్ పరీక్ష ను నిర్వహిస్తామని వారు తెలియజేశారు. మోడల్ పేపర్ ను ఐ ఏ ఎల్ కు చెందిన రిటైర్డ్ జడ్జిలు, సీనియర్ న్యాయవాదులు తయారు చేశారని న్యాయమూర్తుల నోటిఫికేషన్ వచ్చినప్పుడల్లా ప్రతిసారి మోడల్ పరీక్షను ఐఏఎల్ నిర్వహిస్తోందని వారన్నారు. మోడల్ పరీక్షకు హాజరు కాదల్చు కున్నవారు 7013740055, 9963328876 ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి ఈనెల 4న సాయంత్రం లోపు పేరు నమోదు చేయించు కోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఐఏఎల్ నాయకులు పి రెడ్డయ్య డి నాగ ముని లా కాలేజ్ ప్రిన్సిపల్ కాజా మొహిద్దీన్ కడప బార అసోసియేషన్ మాజీ వైస్ ప్రెసిడెంట్ రాజగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## సంఘ సభ్యుల జీవనోపాధుల వార్షిక ప్రణాళిక తయారీపై శిక్షణా కార్యక్రమం





**పీలేరు మేజర్ న్యూస్ :** 2025 - 26 ఆర్థిక సంవత్సరానికి స్వయం సహాయక సంఘం మరియు సంఘ సభ్యులు జీవనోపాధులు ఏర్పాటు చేసుకొనుటకు మరియు కుటుంబ అవసరాల కొరకు కావలసిన ఋణ ప్రణాళిక తయారి పై వి.ఓ. ఏ లకు మరియు ఎన్యుమరేటర్లకు సభ్యుల వారీగా వాస్తవిక అంచనాల ఆధారంగా వార్షిక ఋణ ప్రణాళికను తయారు చేయుడం పై గురువారం మండల మహిళా సమాఖ్య నందు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమంలో ఏ.పి.యం. జోహార్ బాషా మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా సంఘాల లోని మహిళలు వివిధ బ్యాంకుల నుండి బ్యాంకు లింకేజి మరియు మండల సమాఖ్యలలో, గ్రామ సంఘాల నుండి స్త్రీనిధి, ఉన్నతి , ఋణాలని తీసుకొని సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం అవుతూ, సుస్థిర అభివృద్ధికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పొందుతున్నారని, వచ్చే ఆర్థిక సంవత్సరము 2025-26 నకు సంఘ సభ్యులకు అవసరమైన సమయములో వారి జీవనోపాధులు ఏర్పాటుకు కుటుంబ అవసరాలకు కావలసిన పెట్టుబడికి ఋణ మరియు జీవనోపాధుల ప్రణాళిక తయారు చేయుటకు మొబైల్ యాప్ ను ఇవ్వడం జరిగినదని, ఈ యాప్ నందు ప్రస్తుతం ప్రతి సభ్యురాలికి తన అప్పు నిల్వ ఎంత ఉన్నది, రాబోయే 2025-26 ఆర్థిక సంవత్సరములో తనకు, తన కుటుంబ సభ్యులకు జీవనోపాధుల ఏర్పాటుకు మరియు కుటుంబ అవసరాలకు కావలసిన పెట్టుబడికి ఋణ వివరములు నమోదు చేయుట ద్వారా, ఋణ అవసరాల అంచనా ప్రణాళిక తయారుచేయుట, తద్వారా ఆ ప్రణాళిక ప్రకారం ఆయా సమయములో వారికి ఋణ మంజూరు చేయుట ద్వారా సభ్యుల అవసరాలకు పెట్టుబడిని అందించవచ్చని, వార్షిక ఋణ జీవనోపాధుల ప్రణాళిక ద్వారా జీవనోపాధుల కార్యక్రమాలను మరింత విస్తృత పరచడానికి పొదుపులు అప్పులను సమర్థవంతంగా వినియోగిం చడంలోమహిళా సభ్యుల యొక్క సామర్థ్యాలను పెంపొందించడానికి తోడ్పడుతుందని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో మండలంలోని పై వి.ఓ. ఏ.లు, ఎన్యుమరేటర్లు తో పాటు మండలం లోని పాల్గొన్నారు.

## విద్యార్థులు పోటీతత్వం పెంపొందించుకోవాలి



**నందలూరు మేజర్‌న్యూస్:** స్థానిక నాగిరెడ్డి పల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నాడు మండల స్థాయి విద్యారంగ పోటీలను నందలూరు మండల విద్యాశా ఖాధికారి 1 ఎల్. నాగయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుండే విద్యార్థులు విద్యారంగ పోటీల్లో పాల్గొని పోటీతత్వంపెంపొందించుకోవాలని కోరారు. నందలూరు హై స్కూల్ హెడ్ మాస్టర్ షేక్ రౌఫ్ బాష, నాగిరెడ్డిపల్లె హెడ్ మాస్టర్ జయలలిత కుమారి మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి ముందస్తు వేడుకల్లో భాగంగా యు.టి.ఎఫ్. ఉపాధ్యాయ సంఘం ఆధ్వ ర్యంలో విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయడం హర్షణీయం అని కొనియాడారు. యు.టి. ఎఫ్. మండల నాయకులు ముక్కర హరినాథ్ ,కాకి రమేష్ జోషి.. , జి.కృపానందం, వి.సుధాకర్, కె ఆనంద్,ఆరెం చిన్న రెడ్డన్న మాట్లాడుతూ ఈ వ్యాసరచన, వకృత్వ పోటీలకు మండలం లోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 50 మంది పాల్గొనడం అభినందించ దగ్గ అంశమని, దీనికి సహకరించిన ప్రధానోపాధ్యా యులు,ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు..ఈ కార్యక్రమంలో మండలం లోని ఉపాద్యాయులు జంగంశెట్టి చంద్ర కుమార్, పగడాల భరత్ కుమార్, సుబ్బలక్షుమ్మ, పి డి. గౌరీ, పి.ఇ.టీ. జగన్, జూనియర్ అసిస్టెంట్ షాకీర్ హుస్సేన్, ఎం. ఆర్. సి కార్యాలయపు అటెండర్ పూలతోట హరినాథ్, విద్యార్థులు పాల్గొన్నారు.


## జాబ్ మేళాలో 29 మంది ఎంపిక

**పీలేరు మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు మండలం సిఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో మద్రాసుకుచెందినఏఆర్‌కెహెచ్ఆర్ సొల్యూషన్స్ అండ్ సర్వీసెస్ గురువారం నిర్వహించిన జాబ్ మేళాలో 48 మంది పాల్గొనగా వివిధ దశలలో నిర్వహించిన ఇంటర్వ్యూలలో 29మంది ఎంపికైనట్లు సిఎన్ఆర్ కళాశాల కరస్పాండెంట్ విజయభాస్కర్ రెడ్డి తెలిపారు. ఎన్నికైన అభ్యర్థులకు హెచ్ ఆర్ మేనేజర్ కుసుమ సురేష్ కుమార్ నియామక ఉత్తర్వులుఅందజేశారు.ఎంపికైన అభ్యర్థులకు రెండు లక్షల వార్షిక వేతనం అందుతుంది.కార్యక్రమంలోసిఎన్ఆర్‌కళాశాల కరస్పాండెంట్‌విజయభాస్కర్‌రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్‌లావణ్య,అధ్యాపకులుపాల్గొని ఉద్యో గాలక ఎన్నికైన అభ్యర్థులను అభినందించారు.



# రసాభాసగా బి.కొత్తకోట మండల సర్వసభ్య సమావేశం

– మండల సర్వసభ సమావేశాన్ని బహిష్కరించిన ఎంపీటీసీలు



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లి నియోజకవర్గం, బి.కొత్తకోట మండల సర్వసభ్య సమావేశం రసాభాసగా మారింది. మండల సర్వసభ సమావేశాన్ని ఎంపీడీవో దిలీప్ కుమార్ పరిచయంతో మొదలుపెట్టి ముందుగా ఎంపీపీ లక్ష్మీ నరసమ్మ మాట్లాడుతారని తెలిపారు.ఎంపీపీ లక్ష్మీ నరసమ్మ ప్రసంగిస్తున్న సమయంలో 11 మంది ఎంపీటీసీలగాను ఎంపీపీ వదులుకొని పదిమంది ఎంపీటీసీలు మండల సర్వసభ్య సమావేశాన్ని బాయికాట్ చేస్తున్నట్లు ఎంపీడీవోకి విన్నపత్రం ఇచ్చారు.గతంలో రెండుసార్లు జరగవలసిన మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీటీసీ ఫోరం బలం లేనందువలన రద్దుపరిచిన విషయం విధితమే.అప్పటి నుంచి ఇది మూడో మండల సర్వసభ సమావేశం.ఈ సమావేశంలో కూడా ఎంపీపీని బాయికాట్ చేస్తూ అవిశ్వాస తీర్మానానికి పెడుతూ బహిష్కరణ చేశారు.దీనిపై ఎంపీపీ మాట్లాడుతూ ఎస్సీ మహిళ అయినందువలన ఎంపీటీసీలు నామీద అవిశ్వాస తీర్మానం చేస్తున్నారని ఆరోపించారు.అనంతరం పలువురు ఎంపీటీసీలు మాట్లాడుతూ ఎస్సీ మహిళా అయినందువల్ల మేము బాయ్ కట్ చేయలేదని,ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి నాయకత్వంలో ఆయన ఆదేశాల మేరకు ఆమెని ఎన్నుకున్నామని,ఇన్నాళ్లు ఎమ్మెల్యే మాట కట్టుబడే ఆమెను కొనసాగిస్తూ వచ్చాం,కానీ ఆమె మండల సర్వసభ సమావేశం ప్రారంభంలోనే 72 లక్షలు నిధులు ఖర్చు చేశామని చెప్పడంతో ఎంపీటీసీలకు తెలియకుండా నిధులను దుర్వినియోగం చేస్తుందని మరియు మండల ప్రజలు అభివృద్ధికి సహకరించకుండా అందుబాటులో లేకుండా వ్యవహరిస్తుందని పేర్కొన్నారు.మండల సర్వసభ సమావేశానికి ఎంపీటీసీలు మద్దతు లేకుండానే మండల ప్రత్యేక ఆహ్వానితులుగా టిడిపి కూటమికి చెందిన ఐదుగురిని ప్రత్యేక ఆహ్వానితులుగా పిలిపించుకుందని దీంతో తాము సమావేశాన్ని బాయ్ కాట్ చేస్తున్నట్లు పదిమంది ఎంపీటీసీలు తెలిపారు. బాయ్ కాట్ చేసిన ఎంపీటీసీలలో వైస్ ఎంపీపీ ఖాదర్ వలీ,వైస్ ఎంపీపీ రాధ, కో–ఆప్షన్ మెంబర్ నాసర్, ఎంపీటీసీలు ఎల్లప్ప,రామ సుబ్బారెడ్డి, సుబ్బయ్య నాయుడు,బాలకృష్ణ గౌతమి, ఈశ్వరమ్మ,విమలమ్మ,రమాదేవి ఉన్నారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ ఆర్ఐ వీరాంజనేయులు, ఎంఈఓ రెడ్డి శేఖర్,విద్యుత్ శాఖ ఏఈ గిరిధర్, అగ్రికల్చర్ ఏవో చంద్రశేఖర్,హౌసింగ్ శాఖ వర్క్ ఇన్స్పెక్టర్ అలీఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# డిఎంఎక్స్ ఐటీ సర్వీస్ సంస్థకు ఎంపికైన శ్రీ సాయి విద్యార్థులు

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం నాడు ఇంజనీరింగ్ మరియు ఎంబీఏ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు డిఎంఎక్స్ఐటి సర్వీస్ సంస్థ ప్రతినిధులు నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో ఉత్తమ ప్రతిభ కనపరిచి ఎంపికయ్యారని శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ సంస్థ నిర్వహించిన వివిధ దశల ఎంపిక ప్రక్రియలో ఇంజనీరింగ్ విభాగం నుండి 10మంది ఎంబీఏ విభాగం నుండి 5 మంది ఐటీ అసోసియేట్ ట్రైనీ హోదాకు ఎంపికయ్యారని వివరించారు. ఎంపికైన వారికి 2.4లక్షల వార్షిక వేతనం అందుతుందని తెలియజేశారు. కళాశాలలో ప్రతి విద్యార్థికి ఉద్యోగ అవకాశాలను కల్పించడానికి అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తున్నామని పోటీ పరీక్షలలో



ప్రతిభ కనపరచడానికి అవసరమగు అర్థమెటిక్, కమ్యూనికేషన్ స్కిల్స్ ,రీజనింగ్ వంటి అంశాలపై ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఎంపికైన విద్యార్థులకు సంస్థ జనరల్ మేనేజర్ సిద్దేశ్వర్, కో ఫౌండర్ మహేశ్వర్ రెడ్డి ఉద్యోగనియామకపత్రాలను విద్యార్థిని విద్యార్థులకు అందజేశారు.ఎంపికైన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. బాలాజీ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ అధికారి కొత్తపల్లి ఇంతియాజ్ విభాగాల అధిపతులు అధ్యాపకులు అభినందించారు.

# బలిజపల్లె శ్రీ శ్రీ శ్రీ గంగమ్మను దర్శించుకున్న యల్లటూరు శ్రీనివాస రాజు



**రాజంపేట, మేజర్‌న్యూస్:** రాజంపేట నియోజకవర్గం, రాజంపేట పట్టణంలో బలిజపల్లెలో ప్రతి ఏటా ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజలందరూ జరుపుకునే శ్రీ శ్రీ శ్రీ గంగమ్మ జాతర భక్తి శ్రద్ధలతో అత్యంత అంగరంగ వైభవంగా జరగగా,ఈ జాతర సందర్భంగా కార్యనిర్వాహకుల ఆహ్వానం మేరకు జనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజు జాతర కార్యక్రమంలో పాల్గొనిఅమ్మవారిని దర్శించుకున్నారు.నిర్వాహకులు యల్లటూరు శ్రీనివాస రాజుకిప్రత్యేకపూజాకార్యక్రమం నిర్వహించి పూలమాల వేసి తీర్థ ప్రసాదాలు అందజేసినారు. రాజంపేట పార్లమెంటు, నియోజకవర్గప్రజలకు అమ్మవారి ఆశిస్సులుఎల్లవేళలావుండాలని యల్లటూరు శ్రీనివాస రాజు ప్రార్థించారు. జనసైనికులు, జనసేన నాయకులు, ఎన్డీఏ కూటమి నాయకలు పాల్గొన్నారు.

# మండల సమస్యలను మంత్రి దృష్టికి

**నందలూరు మేజర్‌న్యూస్:** నందలూరు మండల సమస్యలను రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి ఎట్క. సత్యకుమార్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని బిజెపి రాష్ట్రగిరిజనమోర్చకార్యదర్శి పోతురాజు మాస్తానయ్య తెలిపారు. మంత్రి కడప పర్యటనలో భాగంగా వచ్చిన సందర్భంలో ఆయనను కలిసి నాగిరెడ్డి పల్లి లోవెలసిన శ్రీశ్రీ శ్రీ మారమ్మ ఆలయ సమస్య ను వివరించడం జరిగింది అని తెలిపారు.వెంటనేస్పందనమంత్రిఅన్నమయ్య జిల్లా కలెక్టర్ చమకూరి శ్రీధం తోమాట్లాడడంజరిగిందనిఅన్నారు.అలాగేఅమ్మవారి జాతరకు మంత్రిని ఆహ్వానించగాఆయనతప్పకుండా వస్తానని హామీఇచ్చారని మస్తానయ్య తెలిపారు.



మంత్రికి సమస్య గురించి వివరిస్తున్న మస్తానయ్య

# శ్రీరాముడు పుట్టిన నేలపై ముస్లిం మైనార్టీలపై వివక్ష ఎందుకు...?

– వక్ఫ్ చట్టసవరణ బిల్లుతో పొంచి ఉన్న ముప్పు – ప్రధాని మోడీ,సీఎం చంద్రబాబులు ముస్లింలకు తీరని ద్రోహం – మదనపల్లి నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ఆగ్రహం

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** వక్ఫ్ బిల్లు సవరణ చేయడం దేశానికే బ్లాక్ డే అని మదనపల్లి నియోజకవర్గ వైఎస్సార్సీపీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ అన్నారు.గురువారం స్థానిక వైఎస్ఆర్సిపి కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ నాయకులతో కలసి ఆయన మాట్లాడుతూ శ్రీరాముడు పుట్టిన నేలపై మైనార్టీలపై వివక్ష ఎందుకని నిలదీశారు. రాష్ట్రంలో చంద్రబాబు,కూటమి ప్రభుత్వం మైనార్టీలకు ఎలాంటి నష్టము,కష్టము రానివ్వమని ముస్లిం మైనార్టీల నమ్మకాన్ని వమ్ము చేశారని విమర్శించారు.రాజకీయాల్లో 40 ఏళ్ల చరిత్ర కలిగిన చంద్రబాబు ముస్లిం మైనార్టీల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్న వక్ఫ్ సవరణ బిల్లుకు లోక్ సభలో ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం మద్దతు తెలపడాన్ని తీవ్రంగా ఖండించారు.ఇది మైనార్టీలకు వెన్నుపోటు పొడవడమేనన్నారు.తెలుగుదేశం పార్టీ చంద్రబాబు నిర్ణయాన్ని మైనార్టీలు స్వాగతించరని



పేర్కొన్నారు. ఇప్పటికైనా చంద్రబాబు నాయుడు రాజ్యసభలో వక్ఫ్ బిల్లును అడ్డుకోని మైనార్టీలపై టిడిపి చిత్తశుద్ధిని చాటు కోవాలని హితవు పలికారు.అనంతరం వైయస్ఆర్సీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షురాలు షమీమ్ అస్లాం మాట్లాడుతూ వక్ఫ్ సవరణ బిల్లుకు లోక్ సభ ఆమోదించడంతో ముస్లిం మైనార్టీల మనోభావాలు దెబ్బతిన్నాయన్నారు.ఈ నిర్ణయంతో ముస్లింలకు నష్టం ఎక్కువ జరుగుతుందన్నారు.ఇలాంటి నిర్ణయాలు దేశానికి పెనుప్రమాదంగా మారబోతున్నాయని హెచ్చరించారు. దేశంలో బిజెపి అధికారం చేపట్టిన తర్వాత రూపాయి పతనం 63 నుండి 83కు పెరిగిందన్నారు.జగన్మోహన్ రెడ్డి ఎన్నికల్లో చెప్పిన మాటకి నేటికీ కట్టుబడి ఉన్నారని గుర్తు చేశారు.మైనార్టీ కోటాలో ఎమ్మెల్యేగా గెలిచిన షాజహాన్ బాషా వక్ఫ్ సవరణ బిల్లుపై నిలదీసి మెమోరాండం ఇవ్వాలన్నారు.కౌన్సిలర్ ముబీనా సలీం మాట్లాడుతూ ముస్లిం మైనార్టీలను దెబ్బతీయడానికి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తెచ్చిన బిల్లుపై నిరసనగా మైనార్టీ బిడ్డగా తాము రాజీనామా చేయడానికి సిద్ధమని ఎమ్మెల్యే కూడా రాజీనామా చేసి కలిసి రావాలని కోరారు.గుండ్లురి రఫీ మాట్లాడుతూ వక్ఫ్ బిల్లు ఆమోదం పొందితే మదనపల్లిలో సుమారు వందకోట్ల ఆస్తినష్టం జరుగుతుందన్నారు. ముబసిర్ అహమ్మద్ మాట్లాడుతూ వక్ఫ్ సవరణ బిల్లు ముస్లిం మైనార్టీలు హక్కులను హరించేలా ఉందన్నారు.ఖాజా మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం బిజెపితో కొనసాగి మైనార్టీలకు అన్యాయం చేస్తే ముస్లిం ద్రోహులుగా మిగిలిపోతామన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైయస్సార్సీపి మైనార్టీ కార్యదర్శి ఎస్.ఏ.కరీముల్లా,మైనారిటీ నాయకులు లియాకత్ అలీ,కొత్తపల్లి మహేష్ బాబు,సలీం, ఇర్ఫాన్, నూర్ మొహిద్దీన్, రహ్మతుల్లా, యునస్,నూర్,కౌన్సిలర్లు షేక్ షబానా,ముబీనా,కో–ఆప్షన్ మెంబర్ శారదా రెడ్డితోపాటు పలువురు పాల్గొన్నారు

# టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసులును కలిసిన పొట్ట శివప్రసాద్

### మండలంలో భూ కబ్జాలు అరికట్టాలని వినతి



**సిద్ధవటం మేజర్ న్యూస్ :** మండలంలోని భూకజ్జాలు అరికట్టాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుదృష్టికిరాజంపేట నియోజకవర్గ బీసీ సెల్ కార్య నిర్వహణ కార్యదర్శి పొట్ట శివ ప్రసాదు వినతి పత్రం సమర్పించారు మండలంలోనిఉప్పరపల్లిగ్రామంలో భూకజ్జాలు మితిమీరి పోతున్నా యని ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతాలు కాకుండా చర్యలు తీసుకోవాలని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసరావు దృష్టికి బుధవారం రాత్రి మంగళగిరి పార్టీ కార్యాలయంలో బీసీ సెల్ కార్య నిర్వాణ కార్యదర్శి శివప్రసాద్ వినతిపత్రం సమర్పి ంచారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పరపల్లి గ్రామంలో గత వైసిపి ప్రభుత్వం లో ప్రభుత్వ స్థలాలు దోచుకుని కూటమి ప్రభుత్వంలో కూడా ఉప్పరపల్లి గ్రామం భూ అన్యాక్రాంతాలకు ఉప్పరపల్లి అడ్డాగా మారిందని వీటిపై చర్య తీసుకోవాలని ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు గ్రామంలో సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లినట్టు తెలియజేశారు

## నేడు విశ్వం ఇంజనీరింగ్ కాలేజీకి సినీ ప్రముఖులు రాక



**కురబలకోట,మేజర్ న్యూస్ :** కురబలకోట మండలం,అంగళ్లు సమీపంలో ఉన్న విశ్వం ఇంజనీరింగ్ కాలేజీకి నేడు అనగా శుక్రవారం జరుగు ఫేర్వెల్ డే పార్టీ నందు పాల్గొనడానికి టీవీ ప్రోగ్రాం ప్రముఖ సింగర్ సంపత్,శిరీష,లాస్య ప్రియ మరియు ప్రముఖ మెజీషియన్ రామ్ అఖిల్ పాల్గొననున్నారు. వీరందరూ శ్రీదేవి డ్రామా కంపెనీ,జబర్దస్త్ ప్రోగ్రామ్ చాలా ప్రముఖ ప్రోగ్రాములలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి తగిన ఏర్పాట్లు జరుగుతున్నాయని ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణారెడ్డి డీన్ పబ్లిక్ రిలేషన్స్ పూజారి అంజప్ప తెలియజేశారు. కావున విద్యార్థులు,తల్లిదండ్రులు ఈ కార్యక్రమానికి హాజరై జయప్రదం చేయాలని కోరారు.

## ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

**పీలేరు మేజర్ న్యూస్ :** ఎన్ ఎం యు ఏ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పెండింగులో ఉన్న సమస్యల పరిష్కారంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా తలపెట్టిన 2.4.2025, 3.4.2025 రెండు రోజుల ఎర్ర బ్యాడ్జి నిరసన కార్యక్రమంలోభాగంగా , రెండవ రోజుజోనల్ నాయకులు ఖాజాపీర్, ఆనంద్, విపి నాయుడు ఆధ్వర్యంలోపీలేర్ డిపోలో ఎర్రబ్యాడ్జి లు ధరించి నిరసన తెలియజేయడమైనది సమస్యలను పరిష్కరిం చాలని 1/2019 సర్క్యులర్ ఖచ్చితంగా అమలు చేయాలని, నైట్ అవుట్ అలవెన్స్ లను 400 రూపాయలుచేయాలని, హయ్యర్ పెన్షన్ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని లీవ్ ఎన్కాష్ మెంట్వెంటనే మంజూరు చేయాలని, ఎలక్ట్రికల్ బస్సులను ప్రభుత్వాలు లేదా సంస్థ కొనాలని , ఈ .హెచ్.స. విధానానికి బదులుగా పాత వైద్య విధానం అమలు చేయాలని గౌరవ ఎండి ఇచ్చిన మెమోరాండం లోపెండింగ్‌లో ఉన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో అధ్యక్షులు సి విరమణ డిపో కార్యదర్శి ఆదినారాయణ అసిస్టెంట్‌సెక్రటరీలోకేష్,ప్రతాప్, శివశంకర్, రామకృష్ణ, రమేష్ , మనోహర్, అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొనడం జరిగింది.



# కనుగొండ యోగిత్ రెడ్డి,యోధన్ రెడ్డి పుట్టినరోజున పలు సేవా కార్యక్రమాలు

### - విద్యార్థులకు నోటుపుస్తకాలు,వృద్ధులకు అన్నదాన కార్యక్రమం





**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లి మల్లయ్యకొండ మాజీ ఛైర్మన్ కనుగొండ మద్దిరెడ్డి మనువళ్లు,కనుగొండ విక్రమ్ రెడ్డి,స్మృతి రెడ్డిల కుమారులు కనుగొండ యోగిత్ రెడ్డి,యోధన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని గురువారం పలు సేవాకార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా పట్టణంలోని బెంగళూరు రోడ్డు నందు గల స్మైల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల,తంబళ్లపల్లెలోని ప్రభుత్వ పాఠశాల,వాల్మీకిపురంలోని వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేశారు. అదేవిధంగా విద్యార్థులకు నోటు పుస్తకాలు,పెన్సిల్స్ అందజేసి వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కనుగొండ మద్దిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు,వృద్ధుల సమక్షంలో తన మనవళ్ల పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. తన కుమారుడు విక్రమ్ రెడ్డికి సేవా కార్యక్రమాలు అంటే ఎంతో మక్కువ అని తెలి పారు. కనుగొండ కుటుంబం తరఫున అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని,భవిష్యత్తులోనూ వాటిని కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చిన్నారులు కనుగొండ యోగిత్ రెడ్డి,యోధన్ రెడ్డిలు భవిష్యత్తులో ఉన్నత స్థానాలకి ఎదగాలని తాత మద్దిరెడ్డి,తండ్రి విక్రమ్ రెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలని ఆకాంక్షించారు. సమాజ సేవా కార్యక్రమాలలో కనుగొండ మద్దిరెడ్డి కుటుంబం ముందు వరుసలో ఉంటుందని కొనియాడారు. ఆ భగవంతుడి ఆశీస్సులతో చిన్నారులు నిండునూరేళ్లు సుఖసంతోషాలు,ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బహుజన యువసేన రాష్ట్ర అధ్యక్షుడు పునీత్,యువనాయకులు సాయి శేఖర్ రెడ్డి,రామ్మోహన్ రెడ్డి,సహదేవ రెడ్డి,రాము, మయూరి,రఫీ, శ్రీధర్, హరి,ఇమ్రాన్,శశి కుమార్,ఆది,శ్రీనివాసులు,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ కార్యకర్తకి టిడిపి నాయకుడు లోకేష్ కొణిదెల అండ

### - కుటుంబ సభ్యులకు రూ.లక్ష ఆర్థికసాయం





**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ఆర్థిక ఇబ్బందులతో మదనపల్లి పట్టణానికి చెందిన రాజంపేట పార్లమెంట్ ఐటిడిపి కమిటీ ఉపాధ్యక్షులు వేల్పుల వెంకటేష్ గురువారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు హుటాహుటిన మీనాక్షి ఆసుపత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. విషయం తెలుసుకున్న మదనపల్లె నియోజకవర్గం టిడిపి నాయకులు లోకేష్ కొణిదెల ఆసుపత్రికి చేరుకొనిఐసీయూలో చికిత్స పొందుతున్న వెంకటేష్ ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను ఆరాతీశారు. ఇటువంటి తొందరపాటు నిర్ణయాలతో కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఉందని,దయచేసి క్షణికావేశాలకు లోనుకావద్దని హితవు పలికారు. అనంతరం వెంకటేష్ తండ్రి,భార్య రాజేశ్వరిని కారణాలు అడిగి తెలుసుకుని ఓదార్చి లక్ష రూపాయలుఆర్థిసాయంఅందజేశారు. ఈ సందర్భంగా లోకేష్ కొణిదెలమాట్లాడుతూపార్టీ నాయకులు,కార్యకర్తలు ఇలాంటి చర్యలకు పాల్పడవద్దన్నారువారికిఏసమస్యవచ్చినా ఆదుకోవడానికి తెలుగుదేశం పార్టీసిద్ధంగాఉన్నాయన్నారు. నాయకులు,కార్యకర్తల సంక్షేమమే టిడిపి, ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు ధ్యేయమన్నారు. వేల్పుల వెంకటేష్ త్వరగాకోలుకోవాలనిఆకాంక్షించారు. కార్యక్రమంలో నవీన్ పెర వలి, రాజేష్‌రాటకొండ,నిరంజన్‌నాని,సిరివేలుచరణ్‌కుమార్,డాక్టర్ మర్రిపాటిరమేష్,వంశీశ్రీనరసింహా,గగన్,సాయిమహేష్,జస్వంత్ చౌదరి ,ప్రభాకర్,కాశీ శ్రీరామ్ వాల్మీకి,మల్లెం ప్రకాష్ నాయుడు పాల్గొన్నారు.


# మానవ మనుగడకు చెట్లే జీవనాధారం

### అడవులను పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరు బాధ్యత చిట్వేలి ఫారెస్ట్ రేంజర్ ధీరజ్ వెల్లడి



**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మానవ జీవితంలో చెట్లు పెనవేసుకుపోయిన సంబంధం ఉందని అలాంటి చెట్లను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉంది అడవులను కాపాడుకొని సమాజానికి రక్షకులుగా నిలవాలని ఆయన కోరారు అడవులలో పనులు కోసం వెళ్తున్న ఎవరైనా వ్యక్తులు అడవులను కాల్చడానికి ప్రయత్నం చేయరాదని అలా చేసినట్లయితే సమాజానికి మనం ద్రోహం చేసిన వారమవుతామని ఎన్నో జీవ ప్రాణులు సజీవ సమాధి అవుతాయని ఆయన తెలియజేస్తూ మానవుడు బ్రతకడానికి కచ్చితంగా ఆక్సిజన్ అవసరమని అలాంటి ఆక్సిజన్ చెట్ల ద్వారానే లభ్యమవుతుందని కాబట్టి చెట్లకు ప్రతి ఒక్కరూ కూడా రక్షించుకునే ప్రయత్నం చేయాలని ఆయన కోరారు గత రెండు మూడు సంవత్సరాలకు పూర్వం అడవులు చాలావరకు దహనం అవుతూ ఉండేవని కాలక్రమమైన కళా జాతర ద్వారా అవగాహన శిబిరాల ద్వారాను ప్రజలకు అడవి సమీప ప్రాంతాల్లోని గ్రామాలలో ముఖ్యంగా కార్యక్రమాలు నిర్వహించి చైతన్యవంతులు చేయడం జరిగిందని ఆయన తెలియజేస్తూ ప్రపంచంలోనే అత్యంత విలువైన వృక్ష సంపద మన సొంతమని అలాంటి వృక్ష సంపదను కాపాడు కోవాలని పొరపాటున కూడా అడవులను కాల్చడానికి ప్రయత్నం చేయవద్దని ఆయన కోరారు అనేక రకాలుగా మానవుడిని జీవితంలో అడవుల ప్రాముఖ్యం ప్రథమ స్థానంలో ఉందని నేడు దాదాపు వర్షాలు పరిస్థితి కూడా చెట్లపైనే ఆధారపడి ఉన్నాయనిటంలో అతిశయోక్తికాదని అన్నారు అడవులు ఎవరైనా సరే కాల్చినప్పుడు తమ సిబ్బంది అవి ఆర్పడానికి సంసిద్ధంగా ఉన్నారని అవసరమైతే ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది సహకారం కూడా తీసుకుంటామని ఆయన తెలియజేయడం జరిగింది సమర్థవంతమైన అధికారులు ఉన్నట్లయితే ఎలాంటి ఇబ్బందికర పరిస్థితులు ఉండవని సమాజానికి తోడ్పాటుగా ఇలాంటి వారి చర్యలు ఉంటాయని ప్రజలు చర్చించుకుంటున్నారు కార్యక్రమంలో ఫారెస్టర్ శ్రీనివాసులు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# పేద ముస్లింల సంక్షేమం కోసమే వక్స్ బోర్డ్ సవరణ బిల్లు




భారతీయ జనతా పార్టీ నేత డాక్టర్ పాలగిరి శ్రీనివాస్ కుమార్ రాజు

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** దేశంలోని పేద ముస్లింల సంక్షేమం కోసమే కేంద్రం బిజెపి ప్రభుత్వం వక్ఫ్బోర్డ్ సవరణ బిల్లును తీసుకొచ్చిందని భారతీయ జనతా పార్టీ రాయచోటి నియోజకవర్గ నేత డాక్టర్ పాలగిరి శ్రీనివాస్ కుమార్ రాజు పేర్కొన్నారు.గురువారం అయన స్థానిక బిజెపి కార్యాలయంలో అసెంబ్లీ కన్వీనర్ నిర్మల్ కుమార్ తో కలిసి మీడియాతో మాట్లాడుతూ వక్స్ బోర్డు ఆస్తులు దేశవ్యాప్తంగా కొంత మంది కబంధహస్తాల కింద ఉండిపోయాయన్నారు.ఆ ఆస్తులు ద్వారా పేద ముస్లింలకు ఎటువంటి మేలు జరగడం లేదన్నారు.వక్స్ బోర్డ్ ఆస్తులు అంటే అవి ముస్లిం మైనార్టీ ప్రజలకు సంబంధించిన ఆస్తులని,అవి అందరికీ ఉపయోగపడే విధంగా ఉండాలనే లక్ష్యంతో ప్రధాని నరేంద్ర మోడీ వక్స్ బోర్డ్ సవరణ బిల్లును తీసుకు రావడం జరిగింద న్నారు.ప్రస్తుతం రాష్ట్రంలోనే కాక దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలలో వక్ఫ్బోర్డు ఆస్తులన్నీ కొంతమందికే పరిమితం అయ్యాయని తెలిపారు.వక్స్ బోర్డు ఆస్తులంటే మైనార్టీ ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా వాటిల్లో విద్యాసంస్థలు నెలకొల్పడం,ఉచిత వైద్య సేవలు అందించే విధంగా ఆసుపత్రులు నెలకొల్పడం లాంటివి చేపట్టాల్సి ఉందన్నారు. కానీ అలా ఎక్కడా జరగడంలేదని అవి కేవలం కాంప్లెక్స్ ఏర్పాటు చేసి కొంతమంది మాత్రమే వాటిని అనువిస్తూ ఉండడంతో చాలామంది పేద ముస్లింలకు అన్యాయం జరుగుతోందన్నారు.ప్రతి పేద ముస్లింకు వక్స్ బోర్డ్ ఆస్తులు ఉపయోగపడే విధంగా చూడాలన్న లక్ష్యంతోనే బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందని చెప్పారు.వక్స్ బోర్డు సవరణ బిల్లు తీసుకురావడంతో దేశవ్యాప్తంగా చాలా మంది ముస్లిం మైనార్టీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.పేద ముస్లిం మైనార్టీల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఎంతో ఉన్నత ఆశయంతో ప్రధాని నరేంద్ర మోడీ తీసుకువచ్చిన వక్స్ బోర్డ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా కాంగ్రెస్,వైసిపి తదితర పార్టీలు అనవసరమైన రాద్ధాంతం చేస్తూ పేద ముస్లిం మైనార్టీలకు అన్యాయం చేసేందుకు సిద్ధపడ్డారని ఆయన ఆరోపించారు.ఈ వక్స్ బోర్డు సవరణ బిల్లు ద్వారా ముస్లిం మైనార్టీ వక్స్ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా రక్షించబడతాయని,ముస్లిం మైనార్టీలకు ఎవరికి ఎటువంటి అన్యాయం జరగదని ఆయన అన్నారు.వక్స్ బోర్డ్ ఆస్తులు కొందరికి పరిమితి కాకుండా అందరికీ ఉపయోగపడే విధంగా చేయడంలో భాగంగా కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన వక్స్ బోర్డ్ సవరణ బిల్లును ప్రతి ఒక్కరూ స్వాగతిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

# వక్ఫ్ చట్ట సవరణ బిల్లును అమోదించడం చారిత్రాత్మక తప్పిదం

- మద్దతు తెలిపిన టిడిపి,జనసేనలకు ముస్లింల వ్యతిరేకత తప్పదు - కాంగ్రెస్ పార్టీ మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కె.బాషా



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :**
ముస్లిం మైనారిటీ ల మనోభావాలను దెబ్బతీసే వక్ఫ్ చట్ట సవరణ బిల్లు-2024కి కూటమి ప్రభుత్వంలో భాగస్వామ్యులైన తెలుగుదేశం, జనసేన పార్టీలు మద్దతునివ్వడం అన్యాయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కె.బాషా ఆరోపించారు.గురువారం తన కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముస్లింలకు అన్యాయం చేసే బిల్లుకు మద్దతునివ్వడం అంటేనే ముస్లిం సమాజానికి ద్రోహం చేయడమేనన్నారు.రాష్ట్రం మరియు దేశవ్యాప్తంగా వున్న వక్ఫ్ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా కాపాడటం కోసం వక్ఫ్ బిల్లులో సవరణ చేస్తున్నామనడం ఎంత మాత్రం నిజం కాదన్నారు.ముస్లిం మైనారిటీ ప్రజలపై కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అక్రమణలకు గురైన వక్ఫ్ ఆస్తులను కాపాడాలే కానీ బిల్లు పేరుతో దూరం చేయడాన్ని హర్షించరని పేర్కొన్నారు.అన్యాక్రాంతమైన వక్ఫ్ ఆస్తులను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తిరిగి స్వాధీనం చేసుకుని అందులో మైనార్టీల అభివృద్ధి కోసం మదరసాలు,యునాని ఆసుపత్రులు,షాదీ మహల్స్ తో విద్యాసంస్థలను ఏర్పాటు చేసి అన్నివిధాలుగా ముందుకు తీసుకువెళ్తే స్వాగతించే వారని గుర్తు చేశారు.దేశంలో ఎక్కడైనా దేవాలయాలు,చర్చిల కమిటీల్లో మైనార్టీలను భాగస్వాములు చేశారా అని నిలదీశారు.అయితే వక్ఫ్ బోర్డు కమిటిలో ఇతరులకు ఎలా స్థానం కల్పిస్తారని ప్రశ్నించారు.వక్ఫ్ సవరణ చట్టం-2024 బిల్లును లోక్‌సభ ఆమోదం పొడడం అంటే ముస్లింలకు చీకటి రోజన్నారు.వక్ఫ్ సవరణ చట్టం 2024 బిల్లుకు లోక్ సభలో చంద్రబాబు కూటమి ప్రభుత్వం మద్దతు తెలపడం అంటే ఏవిధంగా న్యాయం చేశారో సమాధానం చెప్పాలని నిలదీశారు. ఇందుకుగాను ముస్లిం మైనార్టీలనుండిటిడిపి,జనసేనపార్టీలు తీవ్ర వ్యతిరేకతఎదుర్కోవాల్సివస్తుందనిహెచ్చరించారు. కేంద్రంలోని బిజెపి ముస్లిం మైనారిటీలకు ఎన్ని ఎంపీ టికెట్లుకేటాయించిందోసమాధానం చెప్పాల న్నారు. ఇప్పటికైనాబిజెపిరాష్ట్రంలోకూటమి ప్రభు త్వాలు మైనార్టీల పట్ల తమ వైఖరిని మార్చుకొని పక్షంలో వచ్చేఎన్నికల్లోమూల్యం చెల్లించుకోక తప్పదన్నారు.

# దళితుల తాగునీటి కష్టాలను పరిష్కరించాలి

సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాల్ల శ్రీనివాసులు



**రామాపురం మేజర్ న్యూస్:** మండలం సుద్ధమల్ల గ్రామ పరిధిలోని ఓబుల్ రెడ్డి గారి పల్లె హరిజనవాడ లోని దళితుల తాగునీటి సమస్యపై గురువారం ఖాళీ బిందెలతో నిరసన తెలియజేస్తున్న సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి సుమిత్ర లు ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా తాగడానికి గుక్కెడు మంచినీళ్ల కోసం ఎమ్మెల్యే స్థాయి నాయకుల నుండి గ్రామస్థాయి నాయకుల వరకు అనేకదపాలుగా మొరపెట్టుకున్నప్పటికీ ఎటువంటి ఉపయోగం లేదని ఆవేదన వ్యక్తం చేశారు ఎన్నికల సమయంలో వారిని మభ్య పెట్టడానికి ట్యాంకర్ల ద్వారా నీళ్లు సప్లై చేస్తారు ఆ తర్వాత వారిని పట్టించుకునే నాధుడే కరువయ్యాడు వారి కోసం వేసిన బోర్లు నీళ్లు వస్తే పక్కన పల్లెకు సప్లై ఇచ్చారు తప్ప ఏ ఒక్క ఇంటికి నీరు ఒక చుక్క కూడా ఇవ్వనటువంటి పరిస్థితి ఇప్పటికీ నాలుగు కిలోమీటర్లు నీళ్ల కోసం వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాల అవుతున్న నేటికీ దళితవాడలలో పేదరికం నిరక్షరాస్యత నిరుద్యోగం అంటరానితనం తో ఇబ్బందులు పడుతున్నారు కనీస సౌకర్యాలకు నోచుకొని దళితవాడలు ఎన్నో ఉన్నాయన్నారు ఇప్పటికైనా మంత్రి రాంప్రసాద్ రెడ్డి గారు స్పందించి ఈ దళిత వాడికి తాగునీటి శాశ్వత పరిష్కారం డ్రైనేజీ వ్యవస్థ వీధి దీపాలు స్మశాన వాటికకు దారి కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నారాయణ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు

# బలిజపల్లి జాతరలో గంగమ్మతల్లిని దర్శించుకున్న వైసిపి నాయకులు



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రాజంపేట పట్టణం స్థానిక బలిజపల్లిలో గంగమ్మ తల్లిని దర్శించుకున్న వైసిపి నాయకులు మాట్లాడుతూ బలిజిపల్లి గంగమ్మను దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని అంతేకాకుండా కోరిన కోరికలు తీర్చే బంగారం భక్తులకు ఎల్లవేళలా ఆమె ఆశీస్సులు ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మ0దల నాగేంద్ర, చెన్నంశెట్టి రమేష్ బాబు, రత్తయ్య, శంకర, హరి,పురుషోత్తం, మొదలగువారు అమ్మవారిని దర్శించుకోవడం జరిగినది.

# భవిత కేంద్రం సందర్శించిన జూనియర్ సివిల్ జడ్జి ఉమర్ ఫరూక్



**తంబళ్లపల్లె,మేజర్‌న్యూస్ :** అభం శుభం తెలియని దివ్యాంగ పిల్లల సౌకర్యాలు, మౌలిక సదుపాయాలపై దృష్టి సారించాలని తంబళ్లపల్లె జూనియర్ సివిల్ జడ్జ్ ఉమర్ ఫరూక్ సూచించారు. గురువారం ఆయన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు లీగల్ అవేర్నెస్ క్యాంప్ లో భాగంగా స్థానిక భవిత దివ్యాంగుల కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా దివ్యాంగుల మౌలిక వసతులు, వారికి అందించే విద్యా బోధన, సిబ్బంది పనితీరు పై పరిశీలించారు. భవిత కేంద్ర పనితీరు పై దివ్యంగా పిల్లల తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన దివ్యాంగ పిల్లలకు వారి తల్లిదండ్రులకు ప్రభుత్వం అందించే మౌలిక వసతులను సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి త్యాగరాజు, సివిల్ కోర్టు సిబ్బంది ఐ.ఈ ఉపాధ్యాయులు రేఖ, శ్రావణి, ఫిజియోథెరపీ సరళ, కేర్ టేకర్ నాగరత్నమ్మ, సిఆర్పి సుధాకర్ దివ్యాంగుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.


# ఉరి వేసుకుని రైల్వే కోడూరులో యువకుడు మృతి

**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలోని ఇమాం సాహెబ్ వీధికి చెందిన షేక్ అన్వర్ మద్యానికి బానిసై ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు కొంతకాలంగా రాపూరు లోని తన బంధువులు ఇంటి వద్ద వుంటున్నాడు. బుధవారం ఇంటికి వచ్చి అర్ధరాత్రి తర్వాత ఆత్మహత్యకు పాల్పడ్డాడని స్థానికులు తెలిపారు. గురువారం మృతుడి తండ్రి షేక్ బషీర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రైల్వే కోడూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## డొక్కా సీతమ్మ చలివేంద్రాన్ని ప్రారంభించిన ముక్కా వరలక్ష్మీ, ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్





**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** ఆంధ్రరాష్ట్రంలో అన్నపూర్ణగా, నిత్య అన్నదాతగా పేరుగాంచిన గొప్ప మహనీయురాలు డొక్కా సీతమ్మ పేరు మీద చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని ప్రభుత్వ విప్ రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ , కుడా చైర్మన్, రైల్వేకోడూరు టీడీపీ ఇన్‌చార్జి ముక్కా రూపానంద రెడ్డి సతీమణి శ్రీమతి వరలక్ష్మీ అన్నారు. ఏప్రిల్ 3 వ తేదీ, గురువారం నాడు రైల్వే కోడూరు పట్టణంలో ఏర్పాటు చేసిన డొక్కా సీతమ్మ చలివేంద్రంను ఎమ్మెల్యే అరవ శ్రీధర్ , ముక్కా వరలక్ష్మీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు నిత్యాన్నదానం చేసిన అన్నపూర్ణమ్మ డొక్కా సీతమ్మ పేరును మధ్యాహ్న భోజన పథకానికి పెట్టిన ఘనత డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కే దక్కుతుందని అన్నారు. ఈ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు పెద్ద ఎత్తున ఏర్పాటు చేసేందుకు స్వచ్ఛంధంగా ముందుకు రావాలని శ్రీధర్ , ముక్కా వరలక్ష్మీ పిలు పునిచ్చారు. ఈ కార్యక్రమంలో తాతంశెట్టి నాగేంద్ర , నార్జాల హేమరాజ్ , పోతురాజు నవీన్, శేషు, కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మహిళల రక్షణ కవచంగా - శక్తి యాప్



**కలికిరి మేజర్‌న్యూస్:** మహిళల రక్షణ కవచంగా శక్తి యాప్ ఉపయోగపడుతుందని, స్థానిక మండల కేంద్రంలో సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో శక్తి యాప్ పై విద్యార్థినిలకు పోలీస్ సిబ్బంది అవగాహన కలిగించారు.మహిళల భద్రత కోసం ప్రభుత్వం ప్రారంభించిన శక్తి యాప్ అత్యవసర సమయంలో ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు. అత్యవసర సమయంలో ఒకే (%ూూ%) బటన్ ప్రెస్ చేయగానే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం చేరుతుందని ఈ యాప్ అత్యవసర పరిస్థితుల్లో మహిళలకు తక్షణ సహాయం అందించేందుకు ఉపయోగ పడుతు ందని అధికారులు తెలిపారు. ప్రమాదకర పరిస్థితుల్లో ఈ యాప్ ద్వారా పోలీసులకు సమాచారం చేరవేయడం, కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో పాటు, అత్యవసర సేవలు అందిం చేందుకు ఇది ఎంతో మేలైన సాధనమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మహిళా పోలీస్ మాట్లాడుతూ, "ప్రతీ యువతి, మహిళా శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడం చాలా అవసరం. అత్యవసర సమ యంలో ఇది మన రక్షణకు ఎంతో ఉపయోగకరంగా మారుతుందని" మన భద్రత మన చేతుల్లోనే ఉంది" అని అన్నారు.కాలేజీలలో శక్తి వారియర్ గ్రూప్ లను ఏర్పాటు చేయాలని, గ్రూప్ యొక్క ప్రత్యే కతలను వివరించారు.ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ కల్పన, హెడ్‌కానిస్టేబుల్‌మదన్మోహన్‌రెడ్డి,ఉమెన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట మండల ప్రజలకు అత్యంత చేరువలో చమర్తి జగన్మోహన్ రాజు

ఒంటిమిట్ట మండలానికి 2 కోట్ల నిధులు మంజూరు



**ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్ :** ఒంటిమిట్ట మండలంలోని 13 పంచా యతీల అభివృద్ధి కొరకు 68 పనులకు గాను రెండు కోట్ల రూపా యలు ప్రభుత్వం ద్వారా మంజూరు కావడం జరిగిందని గురువారం స్థానిక హరిత ఏపీ టూరిజం హొటల్ లో ఏర్పాటుచేసిన పత్రికా సమావేశంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా నాయకులు సమావేశంలో మాట్లాడుతూ ఒంటిమిట్ట మండలం 13 పంచాయతీలు అభివృద్ధి దిశగా ప్రయాణించేందుకు పార్లమెంట్ అధ్యక్షుడు చెమ్మర్తి .జగన్ మోహన్ రాజు, ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి, కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి. శ్రీధర్ చేసిన కృషి అభినందనీయమని ఒంటిమిట్ట మండల ప్రజలు వారికి ఎప్పటికీ రుణపడిఉంటారనిసమావేశంలోఅన్నారు.కూటమి ప్రభుత్వం రాష్ట్రం లో ఏర్పడి పది నెలలు కావస్తోందని ఒంటిమిట్ట మండల ప్రజానీకం అభివృద్ధిలో ఉండేందుకు పార్లమెంట్ అధ్యక్షులు చేసిన కృషి అమోఘ మని మండల ప్రజల మనసుల్లో ఎప్పటికీ గుర్తు ఉండిపోతారన్నారు. మండల రైతన్నల అభివృద్ధి కోసం ఆయన అహర్నిశలు కృషి చేస్తున్నా దని రైతాంగం సస్యమనంగా ఉండేందుకు పంటలు విస్తారంగా పండేందుకు శ్రీరామ ఎత్తిపోతల పథకం నుంచి సోమశిల వెనుక జనాలను ఒంటిమిట్ట చెరువులో నింపేందుకు శాశ్వతంగా పైపులైన వేయడానికి తన వంతుగా కృషి చేస్తున్నట్లు ఒంటిమిట్ట చెరువులో నీరు పుష్కలంగా ఉండేందుకు తాగునీటి సమస్యకు ఎటువంటి కొరత లేకుండా చూస్తానని వాగ్దానం చేయడం శుభ పరిణామం అన్నారు. అలాగే పల్లె పండుగలో భాగంగా ఒంటి మిట్ట మండలానికి అభివృద్ధి పనుల నిమిత్తం 68 పనులకు గాను 2 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ నిధులు మంజూరు కావడానికి పార్లమెంట్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి, కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి .శ్రీధర్ చేసిన కృషికి ప్రత్యేకంగా నాయకులు ధన్యవాదాలుతెలియజేశారు.రాబోయే రోజుల్లో ఒంటిమిట్ట మండలాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తానని చెప్పడం చాలా శుభదాయకమన్నారు. ఇందుకుగాను పార్లమెంట్ అధ్యక్షునికి మండల నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్పొరేషన్ లోన్లకు, మినీ గోకులాలకు జగన్మోహన్‌రాజు,రాంభూపాల్ రెడ్డి పూర్తి సహకా రాలు అందిస్తున్నట్లు మండల నాయకులు తెలియజేశారు. మండల ప్రజానీకానికి ఏ సమస్య వచ్చినా తాను ఉన్నట్లుగా జగన్ మోహన్ రాజు తెలిపాడని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గజ్జల. నరసింహారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లె. బొబ్బిలి రాయుడు, క్లస్టర్ ఇంచార్జి వెంకటరమణ, రాజంపేట బీసీ సెల్ అధ్యక్షుడు మీనుగ. వెంకటరమణ, హరినాథ్ రెడ్డి ,సుబ్రమణ్యం, పత్తి. సుబ్బరాయుడు, లక్ష్మీ నరసయ్య, తదితర నాయకులు ఉన్నారు.

## పుట్టగొడుగుల పెంపకం పై వర్క్ షాప్ ముగింపు



**కలికిరి మేజర్‌న్యూస్:** జె.ఎన్.టి.యు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాల లోని ఫుడ్ టెక్నాలజీ విభాగం మరియు ఆరన్ సైంటిఫిక్స్, మదనపల్లెవారి ఆధ్వర్యంలో "మష్రూమ్ కల్టివేషన్ వర్క్‌షాప్" మార్చి 13వ తేదీ ప్రారంభమై ఆరు రోజులపాటు జరిగి, ఏప్రిల్ 3వ తేదీ గురువారం విజయ వంతంగా ముగిసింది. ఈ ముగింపు కార్యక్ర మంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం. వెంకటేశ్వరరావు, వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కే. త్యాగరాజన్, ఫుడ్ టెక్నాలజీ విభాగా ధిపతి డాక్టర్ ఎన్. విజయలక్ష్మి, ఆరన్ సైంటిఫిక్ ఫౌండర్ డాక్టర్ ఎన్. నందకిషోర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, ఈ వర్క్ షాప్ ద్వారా విద్యార్థులకు మష్రూమ్ పెంపకం పై ప్రాక్టికల్ అవగాహన కల్పించగలిగామని వ్యవసాయ ఆధారిత పరిశ్రమల్లో శాస్త్రీయ విజ్ఞానం అనుసంధానించడం ఎంత అవ సరమో, ఈ తరహా శిక్షణ ద్వారా అర్థమవు తుందని విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉప యోగించుకుని స్వయం ఉపాధి అవకాశాలు పెంచుకోవాలని అని అన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కే. త్యాగరాజన్ మాట్లాడుతూ, మష్రూమ్ పెంపకం ద్వారా తక్కువ పెట్టుబడితో మంచి లాభాలను పొందవచ్చునని విద్యార్థులు ఈ శిక్షణ ద్వారా తగిన నైపుణ్యాలు నేర్చుకుని స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలని కళాశాల తరఫున ఇలాంటి శిక్షణ కార్యక్రమాలను మరింత ప్రోత్సహించేందుకు మేము కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఫుడ్ టెక్నాలజీ విభాగాధిపతి డాక్టర్ ఎన్. విజయలక్ష్మి మాట్లాడుతూ, పుట్టగొడుగులు పోషకాహార విలువలతో నిండి ఉండటమే కాకుండా, ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని, సరైన విధానంలో పెంచితే, తక్కువ పెట్టుబడితో మంచి ఆదాయాన్ని పొందవచ్చునని, ఈ శిక్షణ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరం అని వివరించారు. ఆరన్ సైంటిఫిక్ ఫౌండర్ డాక్టర్ ఎన్. నందకిషోర్ మాట్లాడుతూ, మష్రూమ్ కల్టివేషన్ టెక్నిక్స్, అవసరమైన పద్ధతులు, మార్కెట్ అవకాశాల గురించి విద్యార్థులకు ప్రాక్టికల్ ట్రైనింగ్ ఇచ్చామని ఇది భవిష్యత్తులో ఉపాధి అవకాశాలను పెంచే దిశగా ఉపయోగపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఫుడ్ టెక్నాలజీ విభాగం అధ్యాపకులు కీర్తి, ఎం. అఖిల, ఎం. మౌనిక, ఆర్. భాగ్యశ్రీ, డాక్టర్ ప్రమోద్ వినయ్ కుమార్, ఏ. షీబారాణి, బోధనేతర సిబ్బంది ప్రసాద్, దీప, శ్రీలత తదితరులు పాల్గొన్నారు. వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, పరిశ్రమల నిపుణులు, విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## ఆప్తుని కడసారి యాత్రలో పాడే మోసిన పంతగాని



**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్‌న్యూస్ :** తనకు అత్యంత ఆప్తుడుగా ఉన్న వ్యక్తి మరణించడంతో ఆ ఆప్తుని కడసారి యాత్రలో పాల్గొని కార్యకర్తలకు, తన మిత్రులకు, శ్రేయోభిలాషులకు తాను ఇస్తున్న విలువను మరోసారి పాడే మోసి మరి చాటుకున్నారు టిడిపి రాష్ట్ర సాంస్కృత విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్. గురువారం తనకు అత్యంత ఆప్తుడైన శంకరన్న మరణంతో ఆయన తీవ్ర ఆవేదనకు లోనయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఅనేక ఒడిదుడుకులు ఎత్తుపల్లాల మధ్య సుదీర్ఘంగా కొనసాగుతున్న నా రాజకీయ ప్రస్థానంలో అనుక్షణం వెన్నుండి బాటలు వేసి పల్లకి మోసిన వారిలో ముందు వరసలో నిలిచిన మా శంకరన్నకి పాడిమోయడంకన్నా ఇంకేం చేయగలననీ, అన్న అని పిలిస్తే అరక్షణంలో వాలిపోయే నువ్వు ఇక లేవని ఊహించడానికి కూడా ఇష్టపడడం లేదు. నువ్వెప్పుడూ మాతోనే ఉంటావు..మా మధ్యనే ఉంటావు.జోహార్ శంకరన్న అని కన్నీరుమున్నీరు అయ్యారు.

## ఏపి ఎమ్మెల్సీగా కొణిదెల నాగబాబు అద్భుతంగా రాణించాలి

- జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు ఆకాంక్ష



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులుగా ప్రమాణం చేసిన కొణిదెల నాగబాబు అద్భుతంగా రాణించి రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేయాలని మదనపల్లి పట్టణ జనసేన సీనియర్ నాయకులు శ్రీరామ రామాంజనేయులు ఆకాంక్షించారు. నాగ బాబు ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా గురువారం శ్రీరామ రామాంజనేయులు, ఆయన కుమారుడు శ్రీరామ హరిహరన్ శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా శ్రీరామ రామాంజనేయులు మాట్లాడుతూ జనసేన పార్టీలో క్రియాశీలకంగా వ్యవహ రించి 100 స్ట్రైక్ రేటుతో పార్టీ విజయం సాధించడంలో ఆయన పాత్ర ఆమోఘ మన్నారు.ఆయన సమర్థతను గుర్తించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎమ్మెల్సీ పదవి అప్పగించారన్నారు.ఆయనకు అన్ని అంశాలపైన మంచి పట్టు ఉందని శాసనమండలి దృష్టికి ప్రజాసమస్యలను తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తారన్నారని ధీమా వ్యక్తం చేశారు.భవిష్యత్తులో కొణిదెల నాగబాబు మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని కోరుకున్నారు.

# కాన్సర్స్, వడ దెబ్బపై ప్రజలకు అవగాహన అవసరం

## డాక్టర్ చిన్న రెడ్డెప్ప



**కలికిరి మేజర్ న్యూస్:** కాన్సర్స్ ,వడ దెబ్బ పై ప్రజలకు అవగాహన అవసరం అని మేడికుర్తి పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ చిన్న రెడ్డెప్ప మరియు ఆరోగ్య విద్యాధికారి మహమ్మద్ రఫీ అన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖధికారి వారి ఆదేశాల మేరకు కలికిరి మండలం మేడికుర్తి పి. హెచ్. సి. పరిధిలోని గుండ్లూరు లో నిర్వహిస్తున్న 104 సేవలలో భాగంగా హాజరైన ప్రజలకు వడ దెబ్బ, కాన్సర్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా ఆరోగ్య విద్యాధికారి మహమ్మద్ రఫీ మాట్లాడుతూ గత సంవత్సరము నవంబర్ 14 వ తేదీ నుండి ఇంటింటి కాన్సర్ సర్వే నిర్వహించడం జరుగుచున్నదని ఇప్పటివరకు మండలం లో 35శాతం సర్వే 18సంవత్సరాల పైబడిన వారికి నోటి, రొమ్ము, గర్భాశయ కాన్సర్స్ పై సర్వే మరియు స్క్రీనింగ్ పూర్తి ఐనదని అన్నారు. అందరికి క్యాన్సర్ పరీక్షలలో భాగంగా ప్రతీ ఇంటిని ఆశా కార్యకర్త, ఏ. ఎన్. ఎమ్, ఎమ్. ఎల్. హెచ్. పి లు సందర్శించి డేటా సేకరించి స్క్రీనింగ్ చేస్తున్నారని అన్నారు. అనుమానిత కేసులను వైద్యులు చూసి పరీక్షలు చేసిన తరువాత వారికి రెఫెర్ చేయవలసి వస్తే ఆశా కార్యకర్తల ద్వారా జిల్లా ఆస్పత్రికి పంపించి తదుపరి క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేసి ఒకవేళ నిర్ధారణ ఐతే వీలైనంత త్వరగా చికిత్స ప్రారంభిస్తారని తెలిపారు. ఎండలు క్రమేపి ఎక్కువ అవుచున్న కారణంగా ఇప్పటికే వాతావరణ శాఖ, రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖలు హెచ్చరికలు జారీచేశాయి. కావున ప్రజలు వడదెబ్బకు గురి కాకుండా జాగ్రత్తలు పాటించాలని, ఎక్కువగా ఎండ కు గురి కావడం వల్ల మెదడు లో ఉష్ణోగ్రతను నియంత్రణ చేసే కేంద్రం దెబ్బతిని వడదెబ్బ కు గురి అయి సరైన సమయం లో ప్రధమ చికిత్స అందక పోతే చనిపోయే ప్రమాదం ఉందన్నారు. ముఖ్యంగా వడదెబ్బ కు వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉండే గర్భవతి, బాలింతలు, 10సంవత్సరాల లోపు పిల్లలు, 60సంవత్సరాల పైబడిన వృద్ధులు చాలా జాగ్రత్తగా ఉండాలి. పొలం పనులు చేయు కూలీలు, రైతులు ఉదయం ఆరు గంటలనుండి పదకొండు గంటల వరకు మరియు సాయంత్రం నాలుగు గంటల పైబడి మాత్రమే పని చేయాలని తెలిపారు. ప్రతీ గంటకు గ్లాస్ నీరు త్రాగాలని, ఓ. ఆర్. ఎస్. పాకెట్స్ అందుబాటులో ఉంచుకోవాలని అత్యవసరం ఐతే తప్ప 11గం పైన బయటకు వెళ్ళరాదని వెళ్ళవలసి వస్తే గొడుగు తీసుకెళ్లాలని, మాంసాహారం, ఉప్పు, కారం, మసాలాలు తగ్గించి తినాలనిఅన్నారు. తరువాత ర్యాలీ నిర్వహించి, కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో ఆరోగ్య కార్యదర్శులు సిద్దమ్మ, ప్రభావతి, ఎమ్. ఎల్. హెచ్. పి. నాగవేణి, ఆశా కార్యకర్తలు, మహిళా పోలీస్ మౌనిక, 104 వాహన సిబ్బంది పాల్గొన్నారు.

# ఉరుములతో మెరుపులతో దద్దరిల్లిన రైల్వే కోడూరు

## ప్రధాన రహదారిపై చెట్లు పడిన పట్టించుకోని అధికారులు





**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్** : రైల్వే కోడూరు మండలంలో గురువారం మధ్యాహ్నం ఉన్నపలంగా వాతావరణంలో పెను మార్పులు చోటు చేసుకోవడంతో ఒక్కసారిగా ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం పడింది. అయితే కొంత ఈదురుగాలులలో రావడంతో అనంతరాజుపేట రాఘవరాజపురం తదితర ప్రాంతాలలో రోడ్డు ప్రక్కనున్న భారీ వృక్షాలు నేలకూలాయి.కడప, చెన్నై జాతీయ రహదారి పై రాఘవ రాజు పురం సమీపంలో రెండు చోట్ల రోడ్డు మీద చెట్లు పడడంతో ప్రభుత్వ వాహనాలు ప్రయాణికులు పాదాచారులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.గాలి వర్షానికి రోడ్డు మీద పడిన చెట్లు తొలగించడానికి సంబంధిత అధికారులు ఎవ్వరూ పట్టించుకోలేదని స్థానికులు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు లోనయ్యారు. వర్షం మధ్యాహ్నం రెండు గంటల నుంచి మూడు గంటల లోపల పడితే ఆ సమయంలో అధికారులు ఎవరూ చెట్లు పడిన విషయాన్ని తెలిసినా సంబంధిత అధికారులు ఎవరు చూసి చూడనట్లుగా వ్యవహరించారని అందువలన ప్రయాణికులకు తీవ్ర అంతరాయం ఏర్పడిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు ప్రధాన రహదారిపై చెట్లు విరిగి పడిన విషయం తెలిసినా పట్టించుకునే పాపాన పోలేదని ఆటోలు బస్సులు ట్రాఫిక్ లో పడి ఆలస్యమైనాయని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా కోడూరులో పిడుగులు పడతాయని ఉద్దేశంతో ప్రజలు ఇంటి నుండి బయటకు రాకపోవడం ఆశ్చర్యకరం వర్షం దాదాపు అరగంట పాటు పడడంతో కోడూరు పట్టణంలోని ప్రధాన రహదారి జలమయమయ్యింది అదేవిధంగా ఎండకు తీవ్ర స్థాయిలో ఇబ్బంది పడుతున్న ప్రజలు ఈ వర్షంతో కొంత ఉపశమనం పొందారు. ఈదురు గాలులకు అరటి చెట్లు పడిపోవడం మామిడి పిందె రాలిపోవడం కొంతమేర నష్టం జరిగిందని కొంతమంది రైతులు ఆరోపిస్తున్నారు.

# ఆధార్ సెంటర్‌లు పనిచేయవు మరి క్యాంపులు పరిస్థితి ఏంటి!



**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం ప్రజా సమస్యల పట్ల అధికారుల నిర్లక్ష్య వైఖరి ప్రస్ఫుటంగా కనబడుతుంది గత రెండు నెలల నుంచి మండలంలో నగిరిపాడు పోలోపల్లి ఆధార సెంటర్ లు పనిచేయకపోయినప్పటికీ తిరిగి పునరుద్ధరిం చవలసిన అధికారులు సమస్య పైన దృష్టి పెడుతున్నారో లేదో తెలియదు కానీ సమస్య అయితే పరిష్కారం కావడం లేదు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టా త్మకంగా ప్రతి ఒక్కరికి ఆధార్ సేవలు అందుబాటులోకి తీసుకురావాలని ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు తెలియజేస్తూ ఉంటే చిట్వేలి మండ లంలోమాత్రం ఉన్న ప్రభుత్వ ఆధార్ సెం టర్లు రెండు పనిచేయకపోవడంతో కేవలం చిట్వేలి ఆదర్ సెంటర్ తోనే క్యాంపులు నిర్వహిస్తున్నామని ఎంపీడీవో తెలియజేశారు మిగతా రెండు ఆధార్ సెంటర్లను కూడా పునరుద్ధరించడానికి ప్రయత్నం చేస్తామ న్నారు మండల ఎంపీడీవో అధికారిపై సమస్యల పరిష్కరించడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారని ప్రజలు చర్చించుకు ంటు న్నారు పరిశుభ్రత పైన కూడా నామ మాత్రపు చర్యలు తీసుకుంటు న్నారని విమర్శలు వస్తున్నాయి అంబేద్కర్ సర్కిల్లో రాపురు రోడ్డుకు పోయే మార్గంలో భారీ స్థాయిలోప్లాస్టిక్‌ఉన్నప్పటికీ కూడా ఎం పీడీవో నిర్లక్ష్యం వహిస్తూ కింది అధికారులకు ఆదేశాలు ఇస్తున్నారో లేదో అర్థం కావడం లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు

# సాధారణ ప్రసవంపై గర్భిణీలకు అవగాహన కార్యక్రమం




**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు సాధారణ ప్రసవంపై గురువారం అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ప్రసవం సమయంలో తల్లికి,శిశువుకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండటానికి తీసుకోవలసిన జాగ్రత్తలునొప్పిని తట్టుకోవడానికి ఉపయో గపడే పద్ధతుల గురించి అలాగే ప్రసవం సమయంలో ఎదురయ్యే సవాళ్లను ఎలా ఎదుర్కోవాలోప్రసవం తర్వాత తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు.ప్రసవం తర్వాత తల్లి మరియు శిశువుల సంరక్షణ గురించి,సిజేరియన్ ఆపరేషన్ ద్వారా కలిగే నష్టాల గురించి గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు నాణ్యమైన పోషకాహారాన్ని తీసుకోవాలని, ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఆసుపత్రిలోని డెలివరీ చేపించుకోవాలని,బిడ్డకడుపులోఉన్న సమ యంలోతల్లితీసుకునేఆహారం బిడ్డ ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్‌కిరణ్‌కుమార్,డాక్టర్ ఆరిఫుల్లా, గైనకా లజిస్ట్ డాక్టర్ హసీనా ఫర్వీన్,సామా జిక ఆసుపత్రి సిబ్బంది,గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు

# ప్రధాన రహదారిపై ప్రైవేట్‌అంబులెన్స్ ఆటో డీ



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు మండలంలో అనంతరాజుపేట వద్ద కడప టు చెన్నై రహదారిలో గురువారం ఎదురెదురుగా ప్రైవేట్ అంబులెన్స్ ఆటో డీ కొని ఆటో డ్రైవర్ నరసింహులు కి స్వల్పంగా గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. స్థానికుల వివరాల ప్రకారం అతివేగమే ప్రమాదానికి గురైందని అంటున్నారు. ఇరువురికి ప్రాణాపాయం లేనందువల్ల ఊపిరి పీల్చుకున్నారని స్థానికులు ఆరోపించారు. బాధితుడిని హాస్పిటల్ కు తరలించి చికిత్స అందిస్తున్నారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.